తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :252 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 25 బుధవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur




### అసలురైతులకే

# రైతుభరోసా వర్తింపు

## పంటలు వేసిన వారి ఆధారంగా చెల్లింపులు

### మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

**ములుగు,డిసెంబర్24తెలుగు వెలుగు :**



అసలుసిసలు రైతులకే పథకం అంటూ..రైతు భరోసా స్కీమ్‌పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. 2024, డిసెంబర్ 24న ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పర్యటించిన సీతక్క.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు.

వివరాలు 2లో

### ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో

# మార్పులు

## సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,డిసెంబర్24తెలుగు వెలుగు :**



ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల ప్రక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. వివరాలు 2లో

### చెరువుల పూర్వ పరిస్థితిపై

# పరిశీలన

## శాటిలైట్ చిత్రాల్లో వివరాల సేకరణ

## త్వరలో అందుబాటులోకి ఎఫ్‌టీఎల్ వివరాలు

### హైడ్రా కమిషనర్

### రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**



హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రజల్లో చైతన్యం పెరిగిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శాటిలైట్ ఛాయాచిత్రాలను కూడా సేకరిస్తున్నారు. గతంలో తీసిన చిత్రాల్లో ఉన్న చెరువుల ఆనవాల్లను పరిశీలించారు. నేరుగా ఆయన అధికారులతో చర్చించారు.

వివరాలు 2లో



### కొత్త సంవత్సరంలో

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

## ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి

## మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు

## గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :** వివరాలు 2లో

### అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను

# తొలగించాలి






## ఖమ్మం నిరసన కార్యక్రమంలో

## భట్టి డిమాండ్

**ఖమ్మం,డిసెంబర్24తెలుగు వెలుగు :**

అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.

వివరాలు 2లో

### 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై

# తొలిసారి సమావేశం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**




'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

వివరాలు 2లో

### ధరలపై ప్రభుత్వం

# కుంభకర్ణ నిద్ర

## ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్

**న్యూఢిల్లీ,డిసెంబర్24తెలుగు వెలుగు :**

ధరలు పెరుగుతున్నా పట్టించుకొవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.

వివరాలు 2లో



### హైకోర్టులో కెసిఆర్,

# హరీష్ రావులకు ఊరట

## మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు

## ఉత్తర్వులు కొట్టివేత

## విచారణ జనవరి 7కు వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**



వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

### బిజెపిని ముంచనున్న

## జిఎస్టీ బాదుడు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎప్పుడూ ..ఎలాంటి చర్చా జరగకుండా ముగుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు కూడా అలాగే ముగిశాయి. ఇందులో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, విపక్షానికి కూడా అంతే బాధ్యత ఉంది. అంబేడ్కర్‌కు అవమానం అంటూ కాలయాపన చేసి సమావేశాలను ముగించారు. ఇకపోతే అధికార పక్షాన్ని నిలదీసే క్రమంలో విపక్షాలు ప్రజాసమస్యలను పూర్తిగా విస్మరించాయి. తమ ధోరణిలోనే పోరాటాలు సాగిస్తున్నాయి. ఇందులో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా

క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

### 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై

## తొలిసారి సమావేశం

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను

## తొలగించాలి

మొదటిపేజీ తరువాయి

కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

### అసలురైతులకే

## రైతుభరోసా వర్తింపు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేయడమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.21వేల కోట్లు పంట రుణమాఫీ చేశామని గర్వంగా చెప్పారు. పెండింగ్ రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్నారు. పంట పెట్టుబడి సాయం కింది ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు స్కీమ్ స్థానంలో రైతు భరోసా అమలు చేయనున్నారు. రైతు బంధు నిధులు దుబారా అయ్యాయని గుర్తించిన రేవంత్ సర్కార్.. రైతు భరోసా స్కీమ్ విధివిధానాల రూపకల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ నివేదిక సమర్పించిన అనంతరం.. సంక్రాంతి నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ మాదిరిగా ప్రతి వ్యవసాయ భూమికి స్కీమ్ వర్తింపజేయకుండా సీలింగ్ పెట్టి కేవలం పంట వేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క పై విధంగా కామెంట్స్ చేశారు.

### ధరలపై ప్రభుత్వం

## కుంభకర్ణ నిద్ర

మొదటిపేజీ తరువాయి

'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేందప్రభుత్వం ధరలను నియంత్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## నేడు మధ్యప్రదేశ్‌లో మోడీ పర్యటన

### కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన

### ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడి

**భోపాల్,డిసెంబర్24తెలుగు వెలుగు :**



ప్రధాని మోడీ బుధవారం మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 25న కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాల్లోని దాదాపు 44 లక్షల మందికి, ఉత్తరప్రదేశ్‌లోని 21 లక్షల మందికి తాగునీరు అందనుంది. దీనికి రూ. 44,605 కోట్లు ఖర్చవుతుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. నదుల అనుసంధానానికి మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కలను సాకారం చేసేందుకు ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 103 మెగావాట్ల జలవిద్యుత్, 27 మెగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,000 గ్రామాలకు చెందిన దాదాపు 7.18 లక్షల రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సాగునీరు పుష్కలంగా అందడంతో పాటు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు అందుతుందని వెల్లడించారు. ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చెంది కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కరువు పీడిత బుందేల్‌ఖండ్ ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ కింద పన్నా టైగర్ రిజర్వ్‌లోని కెన్ నదిపై 77 మీటర్ల ఎత్తు మరియు 2.13 కిలోమీటర్ల పొడవు గల దౌధన్ ఆనకట్ట, రెండు సొరంగాలు నిర్మించనున్నారు. డ్యాంలో 2,853 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు నిల్వ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం ప్రధాని మోడీ సమక్షంలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు, కేంద్ర జలశక్తి మంత్రి త్రైపాక్షిక అవగాహన ఒప్పందం జరిగింది. మార్చి 22, 2021న సంతకాలు చేసుకున్నారు.

### ఎన్నికల పక్రియ నిబంధనల్లో

## మార్పులు

మొదటిపేజీ తరువాయి

పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడించింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.

### చెరువుల పూర్వ పరిస్థితిపై

## పరిశీలన

మొదటిపేజీ తరువాయి

ఇదే క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోనిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో ఆయన ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధికి సంబంధించిన వివరాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్ల వివరాలు తెలుసుకునే విధంగా అవకాశం కల్పిస్తామన్నారు. 'హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయి. ఏర్పాటు తర్వాత జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతాం. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చం. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోం. అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలుంటాయన్నారు. అనధికార నిర్మాణాలు ఎప్పటికైనా ప్రమాదమే. సూరత్‌లో 45 ఏళ్ల తర్వాత కూడా అక్రమ నిర్మాణాలు కూల్చారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు 27 చోట్ల కూల్చివేతలు చేపట్టాం. ఇప్పుడు స్థలాలు కొనేవారు అన్నీ చెక్ చేసుకుంటున్నారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పనికాదు. 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం. పార్కుల కబ్జాలపై వేలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో పార్కులు కాపాడాం. ఓఆర్ఆర్ లోపలే హైడ్రా పరిధి ఉంది. జీఎస్ఐ, ఎన్ఆర్ఎస్సీ సహకారం కూడా తీసుకుంటున్నాం. చెరువులకు సంబంధించిన వివరాలు త్వరలో అందుబాటులోకి తెస్తాం అని రంగనాథ్ వెల్లడించారు.

### హైకోర్టులో కెసిఆర్,

## హరీష్ రావులకు ఊరట

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

### కొత్త సంవత్సరంలో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక పక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ తనిఖీ..

## ప్రజల, పరిశ్రమల భద్రత మరియు రోడ్డు ప్రమాదలపై ప్రత్యేక దృష్టి సారించాలి:

**అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన.. తగు సలహాలు సూచనలు చేసిన ఎస్పీ**

**సైబర్ నేరాల నివారణకు ప్రజలలో అవగాన కార్యక్రమాలు నిర్వహించాలి..**

**జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్.**

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 24.12.2024 నాడు, సంగారెడ్డి జిల్లా, బిడియల్ భానూర్ పోలీసు స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్. గారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం సిబ్బంది టర్న్ అవుట్, పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రత, చెక్ చేయడం జరిగింది. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.. ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని, యు.ఐ కేసులు పరిమిత లిమిట్ నందు ఉండేలా చూడాలన్నారు. బిడియల్ హైదరాబాద్ పరీవాహక ప్రాంతం కావడం వలన భూసంభందిత తగాదాలు అధికంగా ఉంటాయని సివిల్ కేసులల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. మరియు అధిక పరిశ్రమలు ఉండటం వలన ఇతర రాష్ట్రాల నుండి వచ్చే మైగ్రేట్ లేబర్ ఎక్కువగా ఉంటారని, ఎక్కువ దొంగ తనాలు జరగడానికి అవకాశం ఉంటుందని, డే/రాత్రి బీట్ డ్యూటి, పెట్రోలింగ్ అధికారులు రౌడీ, కేడి, సస్పెక్ట్ లను చెక్ చేస్తూ.. అనుమానస్పదంగా ఉన్న ప్రతి వ్యక్తులను చెక్ చేయాలని అన్నారు. తరుచూ వాహనాల తనిఖీ, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను/ వాహనాలను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ, కేడి, సస్పెక్ట్ లను తరుచూ చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డులలో అప్డేట్ చేయాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఆల్ప్రాజోలం తయారి, నిషేదిత గంజాయి, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్, పి.డి.యస్ రైస్ అక్రమ రవాణాకు తావు లేకుండా చూడాలన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, అన్ని అపార్ట్మెంట్లలో, పలు ప్రధాన కూడళ్లలో హై రెజల్యూషన్ కలిగిన సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో అధిక సైబర్ నేరాలు బొల్లారం, అమీన్ పూర్ మరియు పటాన్ చెర్వు స్టేషన్ల పరిధిలో జరుగుతున్నాయని, కమ్యూనిటీ పోలిసింగ్, సోషల్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధతతో ఉండాలని తమకు కేటాయించిన విధిని సక్రమంగా నిర్వహించినప్పుడే అధికారుల మన్ననలు పొందుతారని, చేసిన పనికి గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని, స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. పోలీసు శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, రోజు వ్యాయామం చేస్తూ ఫిట్ గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిడియల్ యస్.హెచ్.ఒ స్వామి గౌడ్, ఎస్ఐ భారత్ బుషాన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.





# పత్రీజీ గారి పిరమిడ్ మహాధ్యాన యాగచక్రాల్లో పాల్గొన్న-

**బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.**

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

కడ్తాల్, మహేశ్వర కైలాసపురి పిరమిడ్ క్షేత్రంలో పి.ఎస్.ఎస్ ఎమ్ పిరమిడ్ మాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాలు నిర్వహించారు.ఈ యొక్క పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పిరమిడ్ మహా ధ్యాన యాగ చక్రాల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఇలాంటి వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి, గ్రామాల నుండి సుమారు పది లక్షల పిరమిడ్ మాస్టర్లు కదలి రావడం పత్రీజీ మహా ధ్యాన యాగ చక్రాల వేడుకలను డిసెంబర్ 21 నుండి 31 వరకు కన్నుల విన్నుల సంబరాలతో జరుపుకోవడం మరియు ఒక మంచి మార్పు కోరుతూ సత్య యుగ ప్రక్షాళనకు నాంది పలుకుతుందని తెలియజేశారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి మరియు వివిధ రాష్ట్రాల పిరమిడ్ మాస్టర్లు పత్రీజీ మహాధ్యాన యాగ చక్రాల్లో పాల్గొని పిరమిడ్ జగత్,శాకార జగత్, ధ్యాన జగత్ ఏర్పాటుకు సహకరించి భారతదేశ నలుమూలల జరిగే పిరమిడ్ మాస్టర్ల సమావేశాలను, శాఖాహార ర్యాలీలను విజయవంతం చేయాలని పేరుపేరునా కోరారు. ఈ యొక్క పత్రీజీ మహా ధ్యాన యాగ చక్రాల్లో కైలాసపురి ఇన్చార్జ్ మాధవి మాస్టర్, పి.ఎస్.ఎస్.ఎం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి గారు, కమిటీ సభ్యులు దామోదర్ రెడ్డి, మారం శివప్రసాద్ గారు, రవి శంకర్ మాస్టర్ గారు, సేవాదళ్ అధ్యక్షులు భూపతి రాజుగారు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు ఆనంద్ కుమార్ గారు, బోధన్ సాయిల్ మాస్టర్, సంగారెడ్డి జిల్లా పి ఎస్ ఎస్ ఎమ్ అధ్యక్షులు పి.సంగమేశ్వర్ మాస్టర్ మరియు వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.



# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా

**మాదం ఐలయ్య..**

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 24

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు. మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు. నియోజకవర్గ అధ్యక్షుడు.పెరమండ్ల.సదానందం గౌడ్. ఒక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి. జూపాక దాసరి ఐలయ్య గౌడ్.నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కొమురయ్య. నియోజకవర్గ యూత్ అధ్యక్షుడ. మ్యాడ గోని శ్రీనివాస్. మండల యూత్ అధ్యక్షుడు. మామునూరి ప్రవీణ్. మండల యూత్ ప్రధాన కార్యదర్శి. కొలిపాక క్రాంతి కుమార్ మండల యూత్ ఉపాధ్యక్షులు. చింతల నరేష్. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్. సహదేవ్ ఎమ్మార్పీఎస్ నాయకులు విజేందర్ మాజీ సర్పంచ్ వెంకట్రావు పల్లె ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేశారు...1)మండల అధ్యక్షులు మాదం ఐలయ్య.2) మండలయూత్ ఉపాధ్యక్షులు. చింతల నరేష్..





# వివాహ విందు వేడుకల్లో పాల్గొన్నా

**డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 24

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ తాండ గ్రామానికి చెందిన వెంకట్ నాయక్ మాజీ సర్పంచ్ సోదరుడి కుమారుడి వివాహ విందు వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా వెంకట్ నాయక్ కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో వెంకట్ నాయక్. ఆకాష్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు.నెహ్రు రాథోడ్.బి రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ ను ఆహ్వానించిన

**వడ్డేపల్లి రాజేశ్వరరావు...**

తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి

అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంగళవారం ఆహ్వానించారు. హరిహర పుత్ర శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం ఈ నెల 31'వ తేదీన కూకట్ పల్లీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా మహా పడిపూజలో పాల్గొనవలసిందిగా కోరుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు హిందూ టైగర్ బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను వడ్డేపల్లి రాజేశ్వరరావు శాలువాతో సత్కరించి పూల పూకే అందజేశారు.



# తడ్కల్ క్లస్టర్ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు ఎస్సై విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానం

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 24

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి లింగోల యాదయ్య,సహాయ కార్యదర్శి చిలక గంగారాం,మంగళవారం కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి వారికి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సాయిలు, ఎర్రోళ్ల రాజు,ఎర్రోళ్ల డేవిడ్,తదితరులు పాల్గొన్నారు





# శ్రీశ్రీశ్రీ మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా

**పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 24

నారాయణఖేడ్ మండల పరిధిలోని నమ్లిమెట్ గ్రామంలో మంగళవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది అనంతరం డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారిని గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు నర్సింహా రెడ్డి.పండరి ముదిరాజ్ తాజా మాజీ ఉపసర్పంచ్. లక్ష్మయ్య. పెంటయ్య. రాజు. కృష్ణ. దశరాత్. కె.మల్లేష్ గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రైతు అభివృద్ధి వికసించిన భారత్ రైతు దినోత్సవం సందర్భంగా

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పట్టణ పరిధిలో గల వెల్టూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తులు రైతుల ఆకాంక్షల స్ఫూర్తితో పరిష్కారం ఎస్బిఐ అగ్రి ఫుడ్ ఎంటర్ ప్రైస్ రుణం రూపాయలు 100 కోట్ల వరకు లోన్ ఆఫర్ చేయబడింది ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు వర్కింగ్ క్యాపిటల్ టర్మ్ లోన్ ఎల్ సి బి జి ఎగుమతులు మొదలైనవి 75% ప్రాసెసింగ్ ఫీజు రాయితీ కలదు దీనికి ముఖ్య అతిథులు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సదాశివపేట బ్రాంచ్ ఆర్ ఎం సూర్యప్రసాద్ సీఎం నవీన్ సార్ శ్రీకాంత్ సార్ మేనేజర్ నవీన్ కుమార్ సిబ్బందితో వచ్చి గ్రామంలో భారీ ఎత్తున ప్రజలకు వివరించడం జరిగింది ఆర్టిఐ 9 న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి డివిజన్ ఇంచార్జ్ మన్నే మల్లేశం,,,, ఎండ్



# మీకు మీ కుటుంబానికి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు.

## మర్పల్లి డైరెక్టర్,పి.యాదగిరి.

**తెలుగు వెలుగు ప్రతినిధి వికారాబాద్ జిల్లా డిసెంబర్ :24 (బంట్వారం)**



నేడు క్రిస్టమస్ పండుగ జరుపుకునే మర్పల్లి మరియు,బంట్వారం మండల ప్రజలకు సుఖ సంతోషంగా ఉండాలని డైరెక్టర్ యాదగిరి.శుభాకాంక్షలు తెలిపారు , అనంతరం ఆయన మా ప్రతినిధితో మాట్లాడుతూ కొత్త నిబంధన లోని సంప్రదాయిక క్రిస్మస్ కథనం ప్రకారం,యేసు క్రీస్తు ప్రభువు జనన విధానం, మరియ కనడానికి కనీసం సత్రంలో స్థలం లేదు, ప్రసవం అయిన తరువాత పశువుల తొట్టిలో పడుకోబెట్టారు. అప్పుడు దేవుని దూత మొదటిగా వారి కొరకు రక్షకుడు పుట్టాడని తెలియజేస్తుంది, ఆ తరువాత తూర్పు దేశ జ్ఞానులు యేసుని దర్శించి, ఆరాధించి వెళ్లారు. దేవదూతలు ఈ విషయాన్ని పశువుల కాపరులకు చెప్పగా, వారు సమాచారం మిగిలినవారికి చెప్పారు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో క్రిస్మస్ సెలవు రోజు, ఈ పండుగను క్రైస్తవుల్లో అత్యధికులు మతపరంగానూ, క్రైస్తవేతరులు సాంస్కృతికంగానూ జరుపుకుంటారు, పశ్చిమదేశాల్లో సెలవుల సీజన్లో అత్యంత ముఖ్యమైన భాగం.క్రీస్తు ఏ నెలలో, ఏ తేదీన జన్మించాడన్న విషయం తెలియకపోయినా, నాలుగవ శతాబ్ది మధ్యభాగం నాటికల్లా పశ్చిమ క్రైస్తవ చర్చి క్రిస్మస్ ను డిసెంబరు 25 నాటికి నిర్వహించడం సాగించింది, ఇదే తేదీని తర్వాత తూర్పు క్రైస్తవం కూడా స్వీకరించింది. ప్రస్తుత కాలంలో క్రైస్తవుల్లో అత్యధికులు గ్రెగోరియన్ కేలండర్లోని డిసెంబరు నెల 25వ తేదీన. నిర్వహించుకుంటున్నారు.ఏదేమైనా కొన్ని తూర్పు క్రైస్తవ చర్చిలు పాత జూలియన్ కేలండర్ ప్రకారమే డిసెంబరు నెల 25 తేదీన, అంటే ప్రస్తుత గ్రెగోరియన్ కేలండర్లోని జనవరి 6 తేదీన జరుపుకుంటున్నాయి. ఈ తేదీ తర్వాతి రోజునే పశ్చిమ క్రైస్తవ చర్చిలు ఎపిఫనీ అనే పండుగ చేసుకుంటాయి. ఐతే ఇది డిసెంబరు 25 తేదీపైన అనంగీకారం కాదు, డిసెంబరు 25 నిర్వహించుకుంటారు.మరొక్కసారి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# హుజూరాబాద్ హనుమాన్ అలయ కమిటీ చైర్మన్ గా కొలిపాక శంకర్ నియామకం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 24**



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ హనుమాన్ దేవాలయ కమిటీని మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రకటించింది.అలయ చైర్మన్ గా కొలిపాక శంకర్, వైస్ చైర్మన్ గా బొల్లు పున్నంచందర్ ను నియమించారు..అలాగే డైరెక్టర్లుగా ప్రతాప నాగరాజు, బుసారపు శంకర్, మాచర్ల నరేష్, ఎర్ర మధులత, గాలీబు రాజేందర్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ భాద్యులు వొడితల ప్రణవ్,నాయకులు గూడూరి స్వామి రెడ్డి, పత్తి కృష్ణారెడ్డి,నేరెళ్ళ మహేందర్ గౌడ్, లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పామాయిల్ పంట పై రైతులకు అవగాహన సదస్సు

**తెలుగు వెలుగు కూసుమంచి**

కూసుమంచి మండలంలోని నేలపట్ల మరియు పోచారం గ్రామాలలో రైతులకు పామాయిల్ పంట సాగుపై మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చుని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేయడం జరిగింది. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. అనంతరం కూసుమంచిలోని నెల్లూరి జగన్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ ద్వారా నేరుగా విత్తే వరి సాగు విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, వంశీకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన

## హుజురాబాద్ బల్దియా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 25**

క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ క్రైస్తవులందరికీ హుజురాబాద్ బల్దియా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండగను పురస్కరించుకొని వారు మాట్లాడుతూ... “కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని..దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయి” అని తన క్రిస్మస్ సందేశంలో హుజురాబాద్ ప్రాంత క్రైస్తవ సోదరులకు,ప్రజలకు క్రిస్మస్, పండగ శుభాకాంక్షలు తెలియజేశారు..



# క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన

## మాజీ ఎమ్మెల్యే శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ ....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు తెలుగు వెలుగు బ్యూరో..**



క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు మరియు ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి భానోత్ హరిప్రియ నాయక్ కిస్మిస్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు... దయామయుడు గాను కరుణామయుడు గాను ఆరాధన అందుకునే గొప్ప దైవం క్రీస్తు యేసు అని ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. క్రీస్తు యేసు చూపిన మార్గంలో పయనించే ప్రేమ కరుణ త్యాగం శాంతి వంటి లక్షణాలను అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు..

# జాతీయస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలుకు ఎంపికైన

## పొన్న వైష్ణవి

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 24**



ఈ నెల 26వ తేదినుండి 29 వరకు ముంబైలో జరిగే జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలోతెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కు చెందిన పొన్న వైష్ణవి పాల్గొననుంది బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వీవీ రమణ తెలిపారు, పొన్న వైష్ణవి ఖాజీపేట లోని మెలుగా పాఠశాలలో పదవ తరగతి చదుతుంది, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ,తదితరులు శు భాకాంక్షలు తెలిపారు.

# అయ్యప్ప స్వామిని దర్శించుకున్నా

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 24**

కేరళ రాష్ట్రంలోని పవిత్రపుణ్య క్షేత్రం అయిన శబరిమల అయ్యప్ప స్వామీ వారిని మంగళవారం రోజున అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అయ్యప్ప స్వామి వారిని మొక్కులు చెల్లించుకొని ప్రజలందరి పై ఆ అయ్యప్ప స్వామి వారి దయ ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతునికి కోరుకున్నారు.



# ఇస్నాపూర్ మంజీరా లిటిల్ బుద్ధ స్కూల్లో క్రిస్మస్ సంబురాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024డిసెంబర్ 24**

ఇస్నాపూర్ మంజీరా లిటిల్ బుద్ధా స్కూల్లో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంజీరా స్కూల్ కరస్పాండెంట్ రేవతి జగన్మోహన్ గారు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జనన నాటక కంఠస్థ వాణ్యాలు అభినయ నృత్యాలు యోసేపు మేరీ మాత వేషధారణలు క్రీస్తు పశువుల పాక అందరిని విశేషంగా ఆకర్షించాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ప్రిన్సిపల్ కుమార్ టీచర్ క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రేవతి జగన్మోహన్ గారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ ప్రపంచానికి పెద్ద పర్వదినం అని కరుణామయుని బోధనలను అందరికీ మార్గదర్శకమని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రేవతి జగన్మోహన్, ప్రిన్సిపాల్ కుమారి టీచర్, సో నా టీచర్, వరలక్ష్మి టీచర్, శ్రీదేవి టీచర్, అఖిల టీచర్, శ్వేతా టీచర్ ,ఆయమ్మలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులందరికీ సంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు శు భాకాంక్షలు తెలియజేశారు...కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశం...దుర్మార్గం, నుంచి సన్మార్గానికి, అమానుషత్వం, నుంచి మానవత్వానికి, చెడు, నుంచి మంచికి, దురాశ ,నుంచి ద్రాతృత్యం ,త్యాగాలకు జీసస్ బాటలు వేశారు...క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైవికమైన ఒక భావన

# పాఠకులకు, పత్రికా యాజమాన్యంకు, క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## మీ భవాని రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి 2024డిసెంబర్ 24**



క్రిస్మస్ గురించి కొత్త నిబంధన లోని సంప్రదాయిక క్రిస్మస్ కథనం ప్రకారం,యేసు క్రీస్తు ప్రభువు జనన విధానం, మరియ కనడానికి కనీసం సత్రంలో స్థలం లేదు, ప్రసవం అయిన తరువాత పశువుల తొట్టిలో పడుకోబెట్టారు. అప్పుడు దేవుని దూత మొదటిగా వారి కొరకు రక్షకుడు పుట్టాడని తెలియజేస్తుంది, ఆ తరువాత తూర్పు దేశ జ్ఞానులు యేసుని దర్శించి, ఆరాధించి వెళ్లారు. దేవదూతలు ఈ విషయాన్ని పశువుల కాపరులకు చెప్పగా, వారు సమాచారం మిగిలినవారికి చెప్పారు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో క్రిస్మస్ సెలవు రోజు, ఈ పండుగను క్రైస్తవుల్లో అత్యధికులు మతపరంగానూ, క్రైస్తవేతరులు సాంస్కృతికంగానూ జరుపుకుంటారు, పశ్చిమదేశాల్లో సెలవుల సీజన్లో అత్యంత ముఖ్యమైన భాగం.క్రీస్తు ఏ నెలలో, ఏ తేదీన జన్మించాడన్న విషయం తెలియకపోయినా, నాలుగవ శతాబ్ది మధ్యభాగం నాటికల్లా పశ్చిమ క్రైస్తవ చర్చి క్రిస్మస్ ను డిసెంబరు 25 నాటికి నిర్వహించడం సాగించింది, ఇదే తేదీని తర్వాత తూర్పు క్రైస్తవం కూడా స్వీకరించింది. ప్రస్తుత కాలంలో క్రైస్తవుల్లో అత్యధికులు గ్రెగోరియన్ కేలండర్లోని డిసెంబరు నెల 25వ తేదీన. నిర్వహించుకుంటున్నారు.ఏదేమైనా కొన్ని తూర్పు క్రైస్తవ చర్చిలు పాత జూలియన్ కేలండర్ ప్రకారమే డిసెంబరు నెల 25 తేదీన, అంటే ప్రస్తుత గ్రెగోరియన్ కేలండర్లోని జనవరి 6 తేదీన జరుపుకుంటున్నాయి. ఈ తేదీ తర్వాతి రోజునే పశ్చిమ క్రైస్తవ చర్చిలు ఎపిఫనీ అనే పండుగ చేసుకుంటాయి. ఐతే ఇది డిసెంబరు 25 తేదీపైన అనంగీకారం కాదు, డిసెంబరు 25 నిర్వహించుకుంటారు. పాఠకులకు, పత్రికా యాజమాన్యం కు, క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు ... మీ భవాని రమేష్ తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు

# జన్మదిన వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి

## పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సిర్గాపూర్ డిసెంబర్ 24**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల సూర్య నాయక్ తండా ఆప్తుడు విజయ్ కుమారుడి జన్మదిన వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా విజయ్ కి కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో అర్జున్ మాజీ ఎంపీటీసీ.సంగ్రామ్. బాబు పాటిల్..నాయకులు తదితరులు పాల్గొన్నారు



# క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన

## చైర్ పర్సన్ సాతవిజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

**తెలుగు వెలుగు డిసెంబర్ 24**

శంకర్పల్లి మున్సిపల్ ప్రజలకు క్రిస్టమస్ పండుగ జరుపుకునే ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలని కోరడం జరిగింది



# ఎన్ హెచ్ ఆర్ సి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా రహీల్ ఖాన్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 24 జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ చైర్మన్ స్వప్న యం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఉట్నూరుకు చెందిన రహీల్ ఖాన్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, నియామక ఉత్తర్వులు అందించారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ఒక బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర, జాతీయ కమిటీల ఆదేశాల మేరకు చేయాలని వారికి సూచించారు. నీతి నిజాయితీతో కూడిన నాయకత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియామకమైన రహీల్ ఖాన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండల కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను బలోపేతం చేసి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమవంతు నిర్విరామ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గం రఘునాథ్, రాష్ట్ర ఈసీ సభ్యులు పూసాల కృష్ణ, జంగిల్ సాగర్, సిరిసిల్ల రాజన్న జిల్లా అధ్యక్షులు అనిల్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బూర్ల వంశీ, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు వెంకట్, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి బలుసు వినోద్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కమలాకర్, భూపాలపల్లి జిల్లా ప్రచార కార్యదర్శి ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వికాస్ హైస్కూల్ సెమీ క్రిస్మస్ వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట లోని ఎవరెస్ట్ ఎన్క్లేవ్ లో శ్రీ వికాస్ హైస్కూల్ సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగ విద్యా సంస్థ అధినేత జర్పుల రవి కుమార్ గారు హాజరై క్రిస్మక్రిబ్ ను ప్రారంబించారు .ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ప్రతి ఒక్కరి ధర్మాన్ని అనుసరించి నడుచుకోవాలని సూచించారు అనంతర విద్యార్థులకు క్రీస్తు జన్మ వృత్తాంతం నాటకం ద్యారా కళ్ళకు కట్టినట్లు చూపించారు . కార్యక్రమములో డైరెక్టర్ రవి కుమార్ గారు ప్రిన్సిపాల్ నవిత గారు ఉపాధ్యాయులు మరియూ విద్యార్థులు పాల్గొన్నారు.



# జోనల్ స్పోర్ట్స్ మీట్ లో చాంపియన్ గా నిలిచిన ఎల్లాపూర్

- శ్రీ చైతన్య జోనల్ స్థాయి క్రీడోత్సవాలో సత్తా చాటిన ఎల్లాపూర్ బ్రాంచ్

- విద్యార్థులు క్రీడల్లో చదువులో రాణించాలి...

- ఏజీఎం పద్మాకర్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 24**

ఖాజీపేట కడిపికొండ లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాలల వరంగల్ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన అభినందన సభ కు ముఖ్యఅతిథిగా పాఠశాల ఏజీఎం పద్మాకర్ హాజరై పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఎన్నుకొని లక్ష సాధనకై కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు సినిమాల పై ప్రభావం చూపకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని, చదువును నిర్లక్ష్యం చేయకూడదని పిలుపునిచ్చారు. అనంతరం రైతు దినోత్సవం సందర్భంగా రైతులను ఘనంగా సన్మానించారు. రైతు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, డీన్ రజనీకాంత్, సి బ్యాచ్ ఇంచార్జ్ మధు, పీఈటీలు ఉదయ్, మౌనిక, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.






# మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా చాగంటి వెంకటేష్ నియామకాలు...

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

## కాప్ర మండల అధ్యక్షులుగా పొలాస సాయి నియామకం...

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబరు 24**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన నియామకంలో భాగంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా చాగంటి వెంకటేష్ ను, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొత్తపేట క్రాంతి కుమార్ ను ,కాప్ర మండల అధ్యక్షులుగా పొలాస సాయి కుమార్, మండల ఉపాధ్యక్షులుగా సిహెచ్ యాదగిరి ని ,మండల ప్రధాన కార్యదర్శిగా సాంబరాజ్ బాల్ రాజ్ లను నియామిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను ఎస్సీ రిజర్వేషన్ కోసం పాటుపడతామని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పని చేస్తామని వారన్నారు. నూతన సభ్యులకు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు..కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి రాజ్ కుమార్, అలుగునూరు సుభాష్, సత్తయ్య, సిద్దయ్య, సిహెచ్ కృష్ణ, కొన్నే స్వామి, రుద్రాక్ష సత్యనారాయణ,ఇ ,రాజు, మహిళలు కనకమ్మ,బుచ్చమ్మ, కనక లక్ష్మి, కవిత,లక్ష్మి,దివ్య వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు



# శంకర్‌పల్లి లిటిల్ స్టార్ స్కూల్ క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ ఛైర్ పర్సన్

**తెలుగు వెలుగు డిసెంబర్ 24 శంకర్‌పల్లి**

శంకర్‌పల్లి మున్సిపల్ లోని లిటిల్ స్టార్ హై స్కూల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, 14వ వార్డ్ కౌన్సిలర్ జూలకంటి శ్వేతా పాండురంగ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జనన నాటక కంఠస్థ వాణ్యాలు అభినయ నృత్యాలు యోసేపు మేరీ మాత వేషధారణలు క్రీస్తు పశువుల పాక అందరిని విశేషంగా ఆకర్షించాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మున్సిపల్ ప్రజలకు ఛైర్ పర్సన్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ ప్రపంచానికి పెద్ద పర్వదినం అని కరుణామయుని బోధనలను అందరికీ మార్గదర్శకమని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంజీత్ కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన కందాల ఉపేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు కూసుమంచి**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాలేరు నియోజకవర్గ క్రైస్తవ సోదరి సోదరులకు అందరికీ పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైవికమైన ఒక భావన అని చెప్పారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం%-%త్యాగాలకు జీసస్ తన జీవితం ద్వారా బాటలు వేశారని కందాళ చెప్పారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ,ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండాలన్నారు. ఇవీ జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలని కందాళ ఉపేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు



# జీళ్ళచెరువులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పాలేరు, డిసెంబర్ 24:తెలుగు వెలుగు ప్రతినిధి**

డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ వీధినంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని, అందరు సంతోషంగా ఉండాలని, అందర్ని యేసుప్రభు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, నాయకులు గోపగాని వీరబాబు, పెండ్ర వెంకన్న, గుమ్మడెల్లి బిక్షం, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి నగేష్, గుమ్మడెల్లి వీరబాబు పాస్టర్లు , భక్తులు పాల్గొన్నారు.



# గంగ కత్వ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

## మండలంలోని చెరువులు అన్ని నింపాలి

## సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## ఇంటింటికి సీపీఎం విరాళాల సేకరణ కార్యక్రమంలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు.నేడు సదాశివపేట మండలం చందాపూర్ గ్రామంలో ఇంటింటికి సీపీఎం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గంగ కత్వ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.మండలంలోని చెరువులు అన్ని నింపే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో రోడ్లు చాలా అద్వానంగా ఉన్నాయని వాటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. జనవరి 25 నుండి 28 వరకు జరిగే రాష్ట్ర మహాసభల కోసం మెగా ఇంటింటా విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మహాసభల ప్రచారంలో ప్రజల్లో మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. మహాసభకు సీపీఎం సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు,జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి ప్రవీణ్, నాయకులు రమేష్ గౌడ్,మల్లేష్ శ్రీనివాస్, పాండురంగం వరప్రసాద్ రమేష్ సిరాజ్ మల్లేశం ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర పథకాలకు ఆకర్షితులై సానికె ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో యువకులు బిజెపిలో చేరిక:

## మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

**శంకర్‌పల్లి తెలుగు వెలుగు డిసెంబర్ 24**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బిజెపిలో చేరుతున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప రెడ్డి గూడ, సింగపురం వార్డులకు చెందిన యువత సానికె ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్న, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, ఆడెపు నర్సింలు, మున్నూరు లోకేష్, మంగలి రాము, మంగలి ప్రవీణ్, బొమ్మన్న గారి సత్యనారాయణ, కావలి మహేష్, అయ్యవారి ప్రవీణ్, చందిప్ప శేఖర్, సాయి ప్రసాద్, సతీష్, రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.



# వికలాంగునికి చేయూతనందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలోని డబల్ బెడ్రూమ్ ప్రాంతానికి చెందినటువంటి బొంతపల్లి సంగమేశ్వర్ అనే యువకుడు కొద్ది సంవత్సరాల క్రితం ఇస్నాపూర్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేసేవాడు. పనిచేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఉపాధిని కోల్పోవడం జరిగింది. తదనాతరం పులిమామిడి రాజు ను సంప్రదించిన వెంటనే వారికి తగిన సహాయాన్ని అందించడం జరిగింది. ఇట్టి ప్రక్రియలో భాగంగా తన కుటుంబాన్ని పోషించకుంట కొరకై ఈకో ఎలక్ట్రికల్ వాహనాన్ని కొనుగోలు చేశారు. ఇట్టి వాహనాన్ని ప్రారంభించుట కొరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ముఖ్య అతిథులు ఆహ్వానించారు. తదుపరి పులి మామిడి రాజు విచ్చేసి ఇట్టి వాహనానికి తన స్వహస్తాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా వారి జీవనోపాధిని కల్పించుకున్నందుకు గాను వారి కుటుంబ సభ్యులు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి సహాయానికి గాను వారి కుటుంబ సభ్యులు పులిమామిడి రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారి కుమారుడు నితిన్ స్వామి, రాగం అనిల్ స్వామి, బొంతపల్లి ఈశ్వరమ్మ, స్వరూప, సంగప్ప, తాలెల్మ రాము, సోమ శంకర్, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.





# శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చిస్తాం..

## పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి తన వంతు కృషి చేస్తానని పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 1,2 వ ఫేస్ కాలనీలలో రూ.42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 42 లక్షల రూపాయల తో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఎమ్మెల్యే అన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి విషయంలో జోక్యం చేసుకుంటే సహించేది లేదు..

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన స్థలంలో స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులను ఏర్పాటు చేయడం దారుణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కే.పి.హెచ్.బి కాలని రమ్య గ్రౌండ్ వద్ద గత ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డ్ భూములలో ప్రజా ప్రయోజనార్థం 10 శాతం స్థలాన్ని దేవాలయాలు, విద్యాసంస్థలు, పార్కు ఏర్పాటుకు వదిలివేయడం జరిగిందని అందులో భాగంగానే ప్రభుత్వం పాఠశాల కొరకు స్థలాన్ని సేకరించి పాఠశాల పనులు జరుగుతుంటే హౌసింగ్ బోర్డ్ అధికారులు ఆ స్థలంలో ఎలా హౌసింగ్ బోర్డులు పెట్టతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయాలి తప్ప అభివృద్ధికి ఆటంకాలు జరిగేలా చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు ప్రజా ప్రయోజనార్థం భాగంగానే గత ప్రభుత్వం స్థలాన్ని కేటాయెంచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హౌసింగ్ బోర్డ్ అధికారులు ఏర్పాటుచేసిన బోర్డులను తొలగించాలని లేనిపక్షంలో హౌసింగ్ బోర్డ్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్, సాయిబాబా చౌదరి, శ్యామల రాజు, గోపి, లక్ష్మిరాజు, లతా, రాము, వెంకట్ రెడ్డి , తులసి రెడ్డి ,కచ్చిన్, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 తెలుగు వెలుగు**

పార్లమెంట్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎఐ సిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖరియ, లోక్సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు.వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి,అనంతరం కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు చేశారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి గురించి చులకన చేసి మాట్లాడడం అనేది చాలా బాధాకరమైన విషయం... నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరు తోడు దొంగలు, మోడీ అమిత్ షా కలిసి దేశ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారు.దానిలో భాగంగానే అంబేద్కర్ ని ఈ విధంగా చులకన చేసి మాట్లాడుతున్నారు.ఈ నిరసన కార్యక్రమం కేవలం ప్రారంభం మాత్రమే ఇంక ముందు ముందు చాలా నిరసన కార్యక్రమాలు చేపట్టడంజరుగుతుంది.కలెక్టర్ కి వినతిపత్రం అందించి దేశవ్యాప్తంగా ఉన్న డిసిసిల ద్వారా వినతి పత్రాలను కలెక్టర్ల ద్వారా భారత రాష్ట్రపతికి అమిత్ షా ని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేస్తున్నామని అని ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ అధ్యక్షులు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ.సుధాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి.రాజేష్ రెడ్డి వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ మంజులరమేష్,సీనియర్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,మార్కెట్ చైర్మన్ లు,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫుడ్ సేఫ్టీ అధికారుల వింత వ్యవహారం

## దొంగలు పడ్డ ఆరు నెలలకు పక్కవారు వచ్చారు అన్నా చందంగా వ్యవహారం

ఇల్లందు శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ లో ఎక్సపైరి వస్తువులు,పాడైపోయిన చిరుధాన్యల పై వార్త పత్రిక వరుస కధనాలు రాస్తున్న, లిఖిత పూర్వక కంప్లైంట్ ఇచ్చిన చలనం ఏది

ఫుడ్ సేఫ్టీ అధికారుల సందేశం ఏంటి వారు వచ్చి తనిఖీలు చేపట్టే నాటికీ మొత్తం పాడైనా వస్తువులు మార్చాకా క్లీన్ చిట్ ఇవ్వడానికి వస్తారా

వార్త రాస్తున్న నాటి నుండి వరుసగా విలేకరికీ బెదిరింపు కాల్స్

ఈ మధ్య కాలంలోనే ఓ విలేకరి పై దాడి అయినా తప్పులను ఎత్తి చూపడం తప్పా

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు**

**తెలుగు వెలుగు బ్యూరో**

ఇల్లందు శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ లో ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసి సంపాదనే లక్ష్యం చేసుకొని పాడైపోయిన వస్తువులు, చిరు ధాన్యలు, పిల్లలు తినే ఎక్సపైరి అయిపోయిన వస్తువులు అమ్మడాన్ని వార్త పత్రికలు నిరంతరం ప్రచురణ చేస్తున్నప్పటికి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంతవరకు వచ్చి తనిఖీలు చేపట్టిన దాకలాలు లేవు. విచిత్రం ఏమిటంటే లిఖిత పూర్వక కంప్లైంట్ ఇచ్చిన, వారిని ఫోన్ లో సంప్రదించి సమాచారం ఇచ్చిన ఇదిగో వస్తున్నాం అదిగో వస్తున్నాం అని జాప్యం చెయ్యడం వెనకాల ఉన్నా మర్మం ఏమిటో వారికే తెలియాలి. ఈ విషయాలు అన్ని క్షుణ్ణంగా గమనిస్తున్నా ప్రజలు దొంగలు పడ్డ ఆరు నెలలకు పక్కవారు వచ్చారు అనే చందంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు ఉందని మాట్లాడుకుంటున్నారు. సదరు సూపర్ మార్కెట్ యాజమాని కీ మేము వచ్చే సరికి నీదగ్గర ఉన్నా పాత, పాడై పోయిన, కుళ్ళి పోయిన, ఎక్సపైరి అయిపోయిన వస్తువులు, చిరు ధాన్యలు, పిల్లలు తినే ఎక్సపైరి చిరు తిండి పదార్దాలు మార్చుకోమని మెమొచ్చి తనిఖీ చేసి క్లీన్ చిట్ ఇస్తామని హిసారా ఇస్తున్నారా దీనికి అర్థం ఏంటి అని ప్రజల మనసులో మాట. ఈ మధ్య కాలంలో రాష్ట్రములో అనేక చోట్ల హాస్టల్లలో ఆహారం తిని పిల్లలు చనిపోయిన సంఘటనలు కూడ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతుంటే ఇలా ఈ సూపర్ మార్కెట్లో ఎక్సపైరి వస్తువులు అమ్మడం మూలాన అది ఉపయోగించే ప్రజలకు జరగరానిది ఏమైనా జరిగితే బాద్యులు ఎవరు అనేది ఫుడ్ సేఫ్టీ అధికారులు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వార్త రాసిన నాటి నుండి సదరు సూపర్ మార్కెట్ యాజమని ఫోన్ కాల్ ద్వారా బెదిరింపులు, అయ్యప్ప దీక్షలో ఉన్నాడు సదరు విలేకరి అని తెలిసి కూడ భూతులు తిడుతూ ఈ సూపర్ మార్కెట్లో జరిగే ఎక్సపైరి వస్తువుల అమ్మకం, పురుగులు పట్టిన చిరుధాన్యల అమ్మకం, పాడైనా వస్తువుల గురించి వార్త రాస్తున్న మొదటి రోజు నుండి సదరు సూపర్ మార్కెట్ యాజమని ప్రతి రోజు విలేకరి కీ ఫోన్ కాల్ చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారు. అదే కాకుండా సదరు విలేకరి అయ్యప్ప మాల దీక్షలో ఉన్నారన్న సంగతి తెలిసి కూడ ఇస్తానుసారం వేరే వేరే వారితో ఫోన్ కాల్ చేయించి భూతులు తిట్టిస్తూ చెప్పలేని మాటలు తిట్టిస్తున్నారు. దుకాణ దారుడు అంటే జరిగిన తప్పును సరి దిద్దుకునే వాడు...? మళ్ళీ అలాంటి తప్పు పునరావృతం కాదని హామీ ఇచ్చే వాడు...? నాసిరకం, ఎక్సపైరి, పురుగులు పట్టిన చిరుధాన్యాలు అమ్మి మళ్ళీ ఈ పద్ధతి కర్రెక్ట్ కాదు ఇలాంటి వస్తువులు ఎందుకు అమ్ముతున్నారు...? మి సరుకులు కొని వినియోగిస్తున్న వినియోగదారుల ఆరోగ్య పాడవుతుంది అని ప్రశ్నిస్తే వార్త రాస్తే ప్రజలబెదిరింపు లకు దిగడం ఏంటి...?మేము అలాగే అమ్ముతాం మీరెందుకు వార్త రాసారు..?మీరు ఎవరినడిగి వార్త రాసారు..? మా సూపర్ మార్కెట్ వల్ల ఎవరైనా హాస్పిటల్ పాలయ్యారా..? మా సూపర్ మార్కెట్ నుండి వస్తువులు కొనుగోలు చేసి ఉపయోగించిన వారు ఎవరైనా చనిపోయారా అంటూ ఎదురు దాడీకి దిగడం ఏంటి..?. ఇవి మా సొంత వ్యాఖ్యలు కావు కవితలు అంతకన్నా కాదు. శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ యజమాని వాక్యలు.శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ లో కుళ్ళిపోయిన, పురుగులు పట్టిన, ఎక్సపైరి అయిపోయిన, పాడై పోయిన వస్తువులు అమ్మకం పై ఓ విలేకరి వార్త రాస్తే సదరు విలేకరికి ఫోన్ చేసి శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ యజమాని చేసిన వ్యాఖ్యలు. అంటే ఎవరైనా వినియోగదారుడు హాస్పిటల్ పాలైతే కానీ, ఎవరైనా చనిపోతే కానీ మి సూపర్ మార్కెట్ పై వార్తలు రాయల సార్. ప్రజల శ్రేయస్సు కోరే వార్త పత్రికలు మీరు చెప్పినప్పుడే వార్త రాయల అంత వరకు మీరు ఎన్ని అరాచకాలు చేసిన, ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచన చెయ్యకుండా ఎటువంటి వస్తువులు అమ్మిన చూస్తూ ఊరుకోవాలా..? డబ్బుందనే అహంకారంతో మేము ఎవరైనా మ్యానేజ్ చెయ్యగలమనే ఆలోచన తో ఎంతకైనా తెగిస్తున్నారు.కొంతమంది నీచ బుద్ధి కలిగిన వ్యాపారస్తులు అందితే జుట్టు అందకపోతే కాలు అనే ధోరణికి దిగజారి వ్యవహరిస్తున్న తీరు పై సభ్య సమాజం మండి పడుతోంది.మి నుండి వస్తువులు కొని మి వ్యాపారాల అభివృద్ధి కి దోహద పడుతున్న వినియోగదారుల పై మీకుండే అభిమానం వారి పట్ల మీరు వ్యవహరించే తీరు ఇదేనా,వినియోగదారుల పట్ల ఇదే మి ఆలోచన అని ప్రజా సంఘాలు, వివిద పార్టీల నాయకులు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు.




# క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు...

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

క్రిస్మస్ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గం క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని ప్రబోధించిన మహానుభావుడు ఏసుప్రభువు అని ఆయన ప్రబోధించిన జీవన సూత్రాలకు అనుగుణంగా నడుచుకుంటే మహెూన్నత వ్యక్తులుగా మారతామని అన్నారు.ఈ సందర్భంగా చిన్నారులకు, క్రైస్తవ సోదరి సోదరీమణులకు అందరికీ మరొక్కసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియపరచుకుంటున్నానని తెలిపారు.



# వివాహానికి.5000 ఆర్థిక సహాయం చేసిన

## 'సిజిఆర్ ట్రస్ట్ సినుముల గోవర్ధన్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో కుమ్మరి బువ్వమ్మ కూతురు కుమ్మరి పూజ వివాహానికి.5000 ఆర్థిక సహాయం చేసిన మన మనసున్న మహారాజు 'సిజిఆర్ ట్రస్ట్ సినుముల గోవర్ధన్ రెడ్డి అతనికి వారి కుటుంబ సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలిపిన అన్నారం స్థానికులు ఈ కార్యక్రమంలో కుమ్మరి రాములు. సంగారెడ్డి జిల్లా %చీూ=ణ% వైస్ చైర్మన్ కుమ్మరి నర్సిములు. లక్ష్మి.గంగమ్మ. అంజమ్మ. సంతమ్మ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఉద్యమంలో చురుకుగా కీలకపాత్ర వహించినందుకు

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరమ్ కమిటీలో

## జిల్లా ప్రధానకార్యదర్శిగా మండ్ల దేవన్ననాయుడు

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 24 తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డా"చిమ శ్రీనివాస్ మండ్ల దేవన్న నాయుడుకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర కొరకు 2002 నుంచి ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొని కీలకపాత్ర వహించిన ఎన్నో కష్ట కష్టాలకు ఓర్చుకొని ఉద్యమంలో పాల్గొన్నందుకు రాష్ట్ర కమిటీ గుర్తించి దేవన్న నాయుడును వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తన జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు తన నియమకానికి సహకరించిన వనపర్తి జిల్లా ఉద్యమకారులకు, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ కి. రాష్ట్ర కన్వీనర్ వనపర్తి గద్దర్ రాజారామ్ ప్రకాష్ కి. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో ఉద్యమకారుల ఐక్యత హక్కుల సాధన కోసం మరింత కృషి చేస్తానని దేవన్న నాయుడు తెలిపారు.




(T.S. Regd)
తెలంగాణ ఉద్యమకారులఫోరం
తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం
రాష్ట్ర కమిటి
సెల్ : 7702877493, 9347237778

Ref. Tuf.dt 6-10-2024 Tuf.dt3-11-2024 — 22-12-2024

**నియామక పత్రం**

శ్రీ M దేవన్న నాయుడు గారిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్: వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ ప్రకటించటమైనది

Dr. చీమ శ్రీనివాస్.
చైర్మన్

# బాలానగర్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్లో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఆర్ ఏ పాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనచే నిర్వాహకులు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగల అరెస్టు





## జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

## సిసిఎస్,వికారాబాద్ జిల్లా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

ఒంటరిగా ఉన్న మహిళల దగ్గర తేది 20.09.2024 రోజున బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2.5 తులాల బంగారు గోలసు స్నాచింగ్ జరిగింది, 22.09.2024 రోజున వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2.5 తులాల బంగారం గోలసు స్నాచింగ్ జరిగింది మరియు అదే రోజున (తేది 22.09.2024) కుల్కచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా బంగారు గోలసు స్నాచింగ్ చేయుటకు ప్రయత్నించినారు అని పిర్యాదులు రాగా అప్పటికప్పుడే ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో రెండు రోజులలోనే 3 స్నాచింగ్ కేసులు నమోదు అవ్వగా అట్టి కేసుల నిందితులను గుర్తించి, అరెస్టు చేయాలని ఉద్దేశం తో ఇట్టి కేసులను ఛాలెంజ్ గా తీసుకొని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు,సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా ఆద్వర్యంలో టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది. టెక్నికల్ ఆధారాలు,ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలలో ఏర్పాటు చేసిన సిసిటివి ద్వారా సేకరించిన ఆధారాలతో జిల్లాలో చైన్ స్నాచింగ్ చేసిన అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ నేరస్థులు అయిన ఎండి జావిద్ మరియు ఒక మైనర్ బాలుడు ఇద్దరినీ కర్ణాటక రాష్ట్రం బిధర్ జిల్లా, హుంనాబాద్ తాలూకా లోని తేజస్ లాడ్జ వద్ద వికారాబాద్ సిసిఎస్ పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకోవడం జరిగింది.

**నేరం చేయు విధానము**

నేరస్థులు అయిన ఎండి జావిద్ మరియు మైనర్ బాలుడు స్నాచింగ్ చేయడానికి ముందుగా తాము దొంగతనం చేసిన ద్విచక్ర వాహనం పైన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి, తమ దగ్గర పెప్పర్ స్ప్రే ఒక వేట కొడవలి ని వెంటపెట్టుకుంటారు.ఇట్టి నేరస్తులు వాకింగ్ చేసే మహిళ లను ,ఆరుబయట కూర్చున్న మహిళ లను, కిరాణా కొట్టులలో ఉన్న మహిళ లనే లక్ష్యంగా చేసుకుంటారు. వీరిలో ఒక నేరస్తుడు బైక్ నడిపిస్తాడు ఇంకొక నేరస్తుడు వెనకాల కూర్చొని ఒంటరి మహిళలను టార్గెట్ చేసి వాళ్ళ మెడలో ఉన్న బంగారం గొలుసులను స్నాచింగ్ చేసుకొని అక్కడి నుండి బైక్ మీద పారిపోతారు. ఎవరైనా వారిని ఎదిరిస్తే వారి కళ్ళలో పెప్పర్ స్ప్రే కొట్టి, వేట కొడవలితో బయపెట్టి పారిపోతారు. ఇట్టి నేరస్తులు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే దొంగతనాలకు పాల్పడుతారు. ఆదివారం రోజున ఎలాంటి నేరాలకు పాల్పడరు. ఏ 1 నేరస్థుడు అయిన ఎండి జావిద్ దొంగతనానికి వచ్చే ప్రతి సారి తన వెంబడి ఆరిఫ్, మేరాజ్, అర్షాద్, రశీద్ పటేల్, ఆఫ్రోజ్, వజీద్, సమీర్, రవూఫ్, అర్బస్ లలో ఎవరినైనా ఒకరిని తోడుగా తీసుకొని వచ్చి నేరాలకు పాల్పడుతాడు. ఏ 1నిందితుని పైన కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్, మెదక్ మరియు రంగారెడ్డి జిల్లాలలో మొత్తం కలిపి సుమారు 150 కేసులు నమోదై ఉన్నాయి.పోలీసుల నుండి తప్పించుకొనే విధానం నేరస్థులు నేరాలకు పాల్పడిన తర్వాత చాలా చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటారు. ఇన్ని నేరాలకు పాల్పడి కూడా కేవలం రెండు సార్లు (ఇది రెండవ సారి ) మాత్రమే పోలీసులకు చిక్కినారు. నేరస్తుడు నేరం చేసిన వెంటనే పోలీసులకు చిక్కకుండా వెంటనే తాము వాడిన బైక్ యొక్క నెంబర్ ప్లేట్ మరియు తాము వేసుకున్న బట్టలను మార్చేస్తారు. టెక్నికల్ గా కూడా పోలీస్ లకు చిక్కకుండా నిందితులు ఎప్పటికప్పుడు తన సెల్ ఫోన్ లు, సిమ్ కార్డ్స్ మార్చుకుంటూ, తమ సెల్ ఫోన్ నుండి ఎవరికి కూడా డైరెక్ట్ గా కాల్స్ చేయకుండా జాగ్రత్తపడుతారు. దారిన పోయే అమాయకులతో మంచిగా మాట్లాడుతూ వారి మొబైల్ ఫోన్ తీసుకొని వారి ఫోన్ నెంబర్ తో నేరస్థులు తమ సెల్ ఫోన్ లో వాట్సాప్ ఏర్పాటు చేసుకొని వాడుతారు. తమ సెల్ ఫోన్ లోని ఇంటర్నెట్ తో కాకుండా తమ ఇతర మొబైల్ లోని హాట్ స్పాట్ తో వీళ్ళు ఇంటర్నెట్ కనెక్ట్ చేసుకొని వాడుతారు. మరియు నేరాలు చేయడానికి వచ్చే ముందు 100 కిలోమీటర్స్ దూరంగా ఉన్నప్పుడే తమ సెల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసుకొని వచ్చి, నేరం చేసిన తర్వాత తిరిగి 100 కిలోమీటర్స్ దూరం వెళ్ళిపోయి తమ సెల్ ఫోన్ లను నేరస్థులు స్విచ్ ఆన్ చేసుకుంటారు. ఏ1 నేరస్తుని పైన సెకండ్ అడ్డల్ .డిస్ట్ .అండ్ సెషన్స్ జడ్జ్ , బిధర్ (సిట్టింగ్ ఏ టీ బసవకళ్యాన్) కోర్ట్ లో యన్ బి స్ పెండింగ్ లో ఉంది, మరియు 2020 సంవత్సరం లో నిందితుడు చర్లపల్లి జైలు(జుడిసియల్ కస్టడీ ) లో ఉన్నపుడు కరోన వ్యాది రాగ చికిస్తా కొరకు గాంధీ హాస్పిటల్ నందు అడ్మిట్ చేయగా అక్కడ ఉన్న ఎస్కార్ట్ పోలీస్ సిబ్బంది కండ్లు కప్పి, పోలీసులకు చిక్కకుండా అక్కడి నుండి పారిపోయినాడు. అప్పుడు చిలకల గూడ పోలీస్ స్టేషన్ నందు కేసు చేసి ఏ1 నేరస్థున్ని పట్టుకొని రిమాండ్ చేయగా జైలులో ఉన్నాడు. అప్పటి నుండి జైలులో ఉండి 2022 నవంబర్ లో సెకండ్ అడ్డల్ .డిస్ట్ .అండ్ సెషన్స్ జడ్జ్ , బిధర్ (సిట్టింగ్ ఏ టీ బసవకళ్యాన్) కోర్ట్ నుండి బెయిల్ తీసుకొని బయటకి రావడం జరిగింది. మళ్ళీ కోర్ట్ కు వెళ్ళాక పోవడం తో అట్టి కోర్ట్ లో యన్ బి డబ్ల్యు పెండింగ్ లో ఉంది.నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా జిల్లాలో వికారాబాద్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో చైన్ స్నాచింగ్ చేయడం జరిగింది, కుల్కచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ చేయుటకు ప్రయత్నం చేయడం జరిగింది. ఇవేకాకుండా సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట్, జహీరాబాద్ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో కూడా నిందితుడు చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది.ప్రస్తుతం నిందితున్ని వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన చైన్ స్నాచింగ్ కేసులో వికారాబాద్ సిసిఎస్ పోలీస్ అధికారులు అరెస్ట్ చేయడం జరుగుతుంది.రికవరీ : నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ పిఎస్ లో నమోదు అయిన కేసులో నుండి 2.5 తులాల గోల్డ్ చైన్, సదాశివపేట్ పిఎస్ పరిధిలోని కేసులో 4 తులాల గోల్డ్ చైన్, జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కేసులోని 3.5 తులాల గోల్డ్ చైన్ లను మొత్తం సుమారు 7,80,000/- రూపాయల విలువ గల 10 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేరస్తుల నుండి రెండు పెప్పర్ స్ప్రే లు మరియు వెటకొడవలి లను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**వికారాబాద్ జిల్లా లోని కేసుల వివరాలు :**

1)బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ తేది :20.09.2024,క్రైమ్ నెంబర్ :123/2024, అండర్ సెక్షన్ 304 బి యన్ స్ . (2.5 తులాల బంగారం రికవరీ పెండింగ్, ఇట్టి బంగారాన్ని బీదర్ లోని తిరుమల జావెలర్స్ లో అమ్మినట్లు నేరస్తుడు ఒప్పుకోవడం జరిగింది. )2) కుల్కచెర్ల పోలీస్ స్టేషన్,తేది: 22.09.2024,క్రైమ్ నెంబర్ : 127/2024, యూ /%ంవ%: 304 బి యన్ స్ . (అట్టెంప్ట్ 5 తులాల బంగారం గోలసు )3) వికారాబాద్ పోలీస్ స్టేషన్,తేది: 22.09.2024,క్రైమ్ నెంబర్ : 353/2024, యూ /సెకండ్ : 304 ఆర్ / డబ్ల్యు 62 బి యన్ స్ . (2.5 తులాల బంగారం రికవరీ)

సంగారెడ్డి జిల్లాలోని కేసుల వివరాలు 1)సదాశివపేట్ పోలీస్ స్టేషన్తేది :16.07.2024,క్రైమ్ నెంబర్ :356/2024, అండర్ సెక్షన్ 304 బి యన్ స్ . (4 తులాల బంగారం రికవరీ)జహీరాబాద్ పోలీస్ స్టేషన్ తేది :08.10.2024,క్రైమ్ నెంబర్ :291/2024, అండర్ సెక్షన్ 304 బి యన్ స్ . (3.5 తులాల బంగారం రికవరీ)అక్యూసెడ్ డీటెయిల్స్ : ఏ1) ఎండి,జావిద్ తండ్రి దస్తగీర్, వయస్సు : 35 సం"రాలు, %=/శీ% జహంగీరబాద్,బండ్లగూడ, చాంద్రాయణగుట్ట,హైదరాబాద్. ఏ2) మైనర్ కావున వివరాలు ఇవ్వడం లేదు.జాగ్రతలుస్నాచింగ్ చేసే నేరస్తులు ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకొని నేరాలు చేస్తారు కావున ఒంటరిగా ఉండే మహిళలు జాగ్రతగా ఉండాలని, ఒంటరిగా ఉన్నప్పుడూ తమ దగ్గర ఉన్నటువంటి బంగారం ఆభరణాలు కనబడకుండా జాగ్రత్తపడాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే తమ కుటుంబ సభ్యులకు గాని, తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని తెలియజేయాలని, లేదా డైల్ 100 ద్వారా జిల్లా పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తే ఎల్లప్పుడు పోలీస్ అధికారులు జిల్లా ప్రజల కోసం అందుబాటులో ఉంటారని ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.పై కేసును ఛేదించిన పోలీసు అధికారులు సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా, హెచ్ సి ఎస్ చెన్నయ్య గౌడ్, జయవర్ధన్, శివకుమార్, పీసీస్ క్రిష్ణ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, అంజప్ప, రామకృష్ణ లకు రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుంది.

# మృతి చెందిన వారిని పూలమాలతో నివాళులర్పించిన

## -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 33 వ వార్డులో ఆర్యవైశ్య సంఘం నాయకుడు కె కె మూర్తి మాతృమూర్తి రత్నమ్మ ఆకస్మిక మరణం చెందగా వార్డు కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి తెలుపగా వారు రత్నమ్మ ఇంటి దగ్గరికి వచ్చి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వనపర్తి మాజీ శాసనసభ్యులు %ు% రాజ్యసభ సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతి తెలిపారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణు రెడ్డి రాంరెడ్డి ఉంగ్ల%ీ% తిరుమల్ మాజీ ఎంపీటీసీ నగేష్ చిట్యాల రాము కరీం తదితరులు పాల్గొన్నారు.



# భవితలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా రెవరెండ్ డేనియల్ రాజు పాస్టర్ భవిత కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బాలరాజు క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మాన్ని అనుసరించి నడుచుకోవాలని సూచించారు అలాగే అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం విద్యార్థులకు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని నాటకం ద్వారా కళ్ళకు కట్టినట్లు విద్యార్థులు ప్రదర్శించారు అలాగే విద్యార్థులు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





# గొల్లగూడెం బిజెపి పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక

**నాపై నమ్మకంతో నాకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తాను**

**భావగోని మహేందర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ బిజెపి పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా బావగోని మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బిజెపి పార్టీ నాయకులు గొల్లగూడ గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. గొల్లగూడెం బిజెపి పార్టీ బూతు కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భావగోని మహేందర్ మీడియా ముఖంగా మాట్లాడుతూ, నాపై నమ్మకంతో గొల్లగూడెం బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బిజెపి పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. పార్టీ అధిష్టానం మేరకు నడుచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నవాబు పేట్ మండల ఇంచార్జ్ ఎస్ రామకృష్ణారెడ్డి, పి శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్ చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి ఎస్ జగన్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు బి గాలయ్య, ప్రసాద్ గౌడ్, చంద్రయ్య, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాస్టర్‌మైండ్ స్కూల్ మోకిలా బ్రాంచ్‌లో క్రిస్మస్ వేడుకలు

**మాస్టర్ మైండ్ స్కూల్ మోకిలా బ్రాంచ్లో క్రిస్మస్ సంబరాలు**

**తెలుగు వెలుగు డిసెంబర్ 24**

ఘనంగాజరుపుకొన్నారు యమ్ కార్యక్రమ్ లో చైర్మన్ రాజు సంగని డైరెక్టర్ రవి యాదవ్ ప్రీతి బాల టీచర్లు అశ్విని అనూష అర్చన ప్రియాంక శ్రీలత సంగీతా నాగమణి పల్లవిరు ప్రత్యేక్ గంగా మోకిలాల్ పోలీస్ స్టేషన్ సివి శివాని హెడ్ కానిస్టేబుల్ దాకగుణ పాండరి ఫల్గానాడ్ లో ఫల్గుణి స్కూల్ అభివృద్ధి సరస్సు రావాలని ఇంకా పిల్లా చదువు ప్రయోజకులు కావలి ప్రార్థలు చేసారు





# పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలను పర్యవేక్షణ చేసిన

## కంగ్టి మండల ఎంపీడీవో సత్తయ్య

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 24**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తాండ, సుక్కల్ తీర్థ్, గాజుల్ పాడ్,నాగూర్ బి, తుర్కవడగావ్, గ్రామాలలో మంగళవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను మండల ఎంపీడీవో పర్యవేక్షించారు అనంతరం ఎంపిడివో సత్తయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో వ్రాయించుకున్న దరఖాస్తు ఫారము ఆధారంగా గ్రామాలలో కుటుంబాల దగ్గరకు వెళ్లి, ఫోటోలు తీయడం జరుగుతుందని లబ్ధిదారులు ఇంటి యాజమాన్యం తప్పకుండ ఈ సర్వే లో పాల్గొని ఇండ్ల జాబితాను వ్రాయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంట రాజారాంతాండ గ్రామ కార్యదర్శి రాజు, రవి సుక్కల్ తీర్థ్ సెక్రటరీ గ్రామస్తులు, రామ్ కిషన్, రమేష్ జైసింగ్,దేవిదాస్ విట్టల్ మేస్త్రి, సురేష్ పటేల్, శివాజీ పటేల్, రాజు డీలర్,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# రామేశ్వరం ఆలయం వద్ద కలకలం

## బట్టలు మార్చుకునే గదిలో సీసీ కెమెరాలు

**చెన్నై, డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం ఆలయం వద్ద షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆలయ సందర్శనకు వెళ్లిన ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. సముద్రతీరంలో దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా లభ్యమైంది. ఇది చూసిన సదరు భక్తురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం ఆలయ సందర్శనకు వెళ్లింది. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం ఆచరించింది. అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తీరం వద్ద ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్లింది. అక్కడ రహస్యంగా ఉంచిన కెమెరాలను గుర్తించింది. ఈ విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు, ఆలయ అధికారుల దృష్టికిక తీసుకెళ్లింది. మహిళ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆలయ అధికారులు గదిలో రహస్యంగా అమర్చిన కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. బూత్ నిర్వాహకులు రాజేష్‌ను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ తర్వాత సమీపంలో టీస్టాల్ నడుపుతున్న మీరా మొయిదీన్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. అతడు రాజేష్‌కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.



# హిమాచల్‌లో భారీగా కురుస్తున్న మంచు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

ప్రముఖ కొండ ప్రాంతమైన హిమాచల్ ప్రదేశ్‌లో భారీగా మంచు కురుస్తోంది. అక్కడ ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. ఇళ్లు, రహదారులు, వాహనాలు, చెట్లపై భారీగా హిమపాతం పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపుమేర శ్వేత వర్ణం అలుముకున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం మనాలీ, రాజధాని సిమ్లా సహా తదితర ప్రాంతాలను మంచు దుప్పటి కప్పేసింది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోయింది. దీంతో స్థానిక ప్రజలు, పర్యాటకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మంచు పరిస్థితుల దృష్ట్యా అధికారులు పలు రహదారులను మూసివేశారు. మూడు జాతీయ రహదారులు సహా 174 రోడ్లను మూసివేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు.



# కూల్చివేతలు, అరెస్టులు తప్ప ఏంమున్నాయ్ : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మండిపడ్డారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతున్నది అంటూ ప్రశ్నించారు. కూల్చివేతలు, ఎగవేతలు, కరెంటు కోతలు, చిన్నారుల చావులు, కోడెల అమ్మకాలు, అల్లర్లు, అబద్ధాలు, పగలు, ప్రతీకారాలు, దాడులు, దౌర్జన్యాలు, ధర్నాలు, దీక్షలు, ఢిల్లీ టూర్లు, అప్పులు, తప్పులు, డైవర్షన్లు, స్టంట్లు, బూతులు, లూటీలు, కేసులు, అరెస్ట్‌లు.. ఇవేనా? ఇంకేమైనా ఉంటే చెప్పండి అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.



# వీసా లేకున్నా మలేషియా టూర్

**న్యూఢిల్లీ,డిసెంబర్24తెలుగు వెలుగు :**

భారతీయులు మరో రెండేళ్ల వరకూ వీసా లేకున్నా మలేషియాకు వెళ్లవచ్చు. 2026 డిసెంబర్ 31 వరకూ వీసా లేకుండా తమ దేశంలో 30 రోజులు పర్యటించవచ్చని అక్కడి ప్రభుత్వం తెలిపింది. 2025 ఏషియన్ చాంపియన్ షిప్ చైర్మన్ షిప్ మలేషియాకు రానున్నది. ఈ నేపథ్యంలో మలేషియాలో పర్యటనకు ఏర్పాట్లు చేసుకోవచ్చునని మలేషియా హోంశాఖ సెక్రటరీ జనరల్ దాటుక్ అవాంగ్ అల్లిక్ జెమాన్ తెలిపారు. పర్యాటక రంగం విస్తరణ, ఆర్థిక వఅద్ధి ఉద్దీపనకు తొలుత 2023 లో మలేషియా వీసా మినహాయింపు పక్రియ ప్రారంభించింది. చైనా పౌరులకు కూడా వీసా మినహాయింపునిచ్చింది మలేషియా పర్యాటక రంగానికి భారత ప్రయానికులు చాలా కీలకం.



# యేసు క్రీస్తు జనులందరిని కరుణ, ప్రేమ,ఆప్యాయతతో కరుణించెను

## పశ్చాతాపం స్వీకరించిన వారే యేసు ప్రభువు వారసులు

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 24 తెలుగు వెలుగు న్యూస్**

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి క్రిస్మస్ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పాస్టర్ల ప్రార్ధనల నడుమ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఘనంగా వేడుకలు ప్రారంభించారు. గంధం.పరంజ్యోతి, పాస్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యములో పలువురు పాస్టర్లు నిరంజన్ రెడ్డి కి ఆశీర్వాదాలు అందజేస్తూ రాబోవు కాలములో ఉన్నతమైన పదవులు అధికారం పొంది అభివృద్ధి కొనసాగించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.యేసు ప్రభువు ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని త్యాగాలు చేశారని అన్నారు. మానవులందరికి కరుణ ప్రేమ ఆప్యాయత అనురాగం పంచాలని, ద్వేషం, అసూయ పెంచుకోకుండా మానవులందరిని సమానంగా చూడాలని ఉద్బోధించారని వారి అడుగు జాడలలో నడుస్తూ మనలో ఉన్న రుగ్మతలను వదిలి పెట్టి ప్రతి క్రిస్మస్ పండుగకు ఒక కొత్త మంచి అలవాటును నేర్చుకోవాలని హితవు పలికారు. దేవుని ఎరూపములో కొలిచిన మనలోని చెడును విసర్జించిన మంచిని అస్వాదించినపుడే భగవంతుడు అశీర్వాదిస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు జనార్ధన్,కృపాకర్,యేసన్న,నిర్మల లవింగ్ స్టన్, డాక్టర్. రాఘవులు జోషప్, యాకూబ్, గంధం.విజయ్ కుమార్, కేశవ్,జాన్ మార్కు,స్వామి దాస్,సిటిజన్ సి.ఈ.ఓ రవికుమార్ నాయకులు వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్ గులాం ఖాదర్ ఖాన్,రమేష్ నాయక్, స్టార్. రహీమ్,మురళీ సాగర్,సునీల్ వాల్మీకి, ఎకె పాషా జాణంపేట. శ్రీనివాసులు,డాక్టర్. డ్యానియల్ ఆరీఫ్, చిట్యాల. రాము, నందిమల్ల రవి, ఎం.బాలరాజు,డి.మన్యం అఖిలేందర్ వజ్రాల సాయిబాబా శిరి వాటి. శంకర్, గొర్ల





రాంచందర్,చిలుక.సత్యం,నయ్యూమ్,హఫీజ్,సి.వినోద్,ప్రశాంత్ వజ్రాల.రమేష్ కుమ్మరి. రామస్వామి మునేశ్వర్, ఖాధర్ష తోట శ్రీను, రామకృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వందేభారత్‌లో స్లీపర్ కోచ్ రన్ విజయవంతం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో–ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చైన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది. ఎస్ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.

**గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..**

ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్,







ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

**ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..**

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

# రాజ్యాంగంపై బిజెపికి నమ్మకం లేదు

## అమిత్ షా వ్యాఖ్యాలే ఇందుకు నిదర్శనం

## సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ విమర్శలు

**విజయవాడ,డిసెంబర్24తెలుగు వెలుగు :**

రాజ్యాంగంపై బీజేపీకి అభిమానం లేదని ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. పార్లమెంట్‌లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచాడని, ఆయనను ప్రధాని మోడీ వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని డిసెంబర్ 30వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తాం అని తెలిపారు. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసిందని, సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందించడం లేదన్నారు. ఆదాని అంశంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? అని రామకృష్ణ ప్రశ్నించారు.విజయవాడ దాసరి భవన్‌లో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్, ఇతర నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ 'డిసెంబర్ 26 నుండి శత వార్షికోత్సవాలు ప్రారంభం అవుతాయి. సీపీఐ శత వార్షికోత్సవ సభ ఖమ్మంలో 2026 డిసెంబర్ 26న జరుగుతుంది. దేశంలో కాంగ్రెస్, సీపీఐ మాత్రమే 100 సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీలు. సంవత్సరం పొడవునా శత వార్షికోత్సవ సభలు జరుగుతాయి. 26న విజయవాడలో శత వార్షికోత్సవ సభలు జరుగుతాయని చెప్పారు. 'పార్లమెంట్‌లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచారు. ప్రధాని అమిత్ షాని వెనకేసుకొస్తున్నారు. రాజ్యాంగంపై బీజేపీకి అభిమానం లేదు. రాజ్యాంగ పీఠిక మార్చాలని బీజేపీ ఎంపీ సుప్రీంకోర్టులో కేసు వేశారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని 30వ తేదీన దేశ వ్యాప్తంగా ఆందోళన జరుగుతుంది. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసింది. సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందించడం లేదు, ఆయన బయపడుతున్నారు. ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి. చిన్న చిన్న అంశాలపై స్పందిస్తున్న సీఎం ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదు. ఆదాని అంశంపై పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు?. చంద్రబాబు నిద్రా పోతున్నారా? లేక నిద్ర పోయినట్లు నటిస్తున్నారా?. ఆదాని అంశంపై చర్యలు తీసుకొనే వరకు సీపీఐ పోరాటం చేస్తుందని రామకృష్ణ తెలిపారు.



# అమిత్ షాకువ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

## ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహంనుంచి కలెక్టరేట్ వరకు నిరసన

## అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.



# సెకనుకు రెండు బిర్యానీలు...

### 97 లక్షలకు పైగా ఆర్డర్ చేసిన హైదరాబాదీలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగడ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్



పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,డిసెంబర్24తెలుగు వెలుగు :**

ఈవీఎంల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. వీఎంల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీలో డిఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బైక్‌ను ఢీకొట్టి 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన ట్రక్

### సోషల్ మీడియాలో వీడియో వైరల్

**లక్నో, డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అతివేగంగా వెళ్తున్న ట్రక్కు ముందు వెళ్తున్న బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. అనంతరం 100 మీటర్ల వరకూ అలాగే ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఆగ్రాలోని వాటర్ వర్క్స్ రోడ్డులో ఆదివారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్తుండగా.. వెనుకనుంచి అతివేగంగా వస్తున్న ఓ ట్రక్కు వెనుక నుంచి బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో ట్రక్కు ముందు భాగంలో బైక్‌తోపాటు ఆ ఇద్దరు యువకులు చిక్కుకుపోయారు. ఓ యువకుడి తల ట్రక్ ముందు టైరుకు అడుగు దూరంలో ఉంది. ఆ ఇద్దరు యువకులు ప్రాణ భయంతో కాపాడండి అంటూ కేకలు వేస్తున్నా ట్రక్కు డ్రైవర్ అవేవీ పట్టించుకోకుండా వేగంగా వెళ్లసాగాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు ఈ తతంగాన్నంతా గమనించి ట్రక్కును ఓవర్‌టెక్ చేసి ఆపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆ ఇద్దరు యువకులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పోలీసులు వచ్చే సరికి ఆ ట్రక్కు డ్రైవర్‌కు స్థానికులు దేహశుద్ధి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.



# సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయాలు వద్దు

### సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**



సంధ్య థియేటర్ ఘటనను రాజకీయం చేయడం తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.. సినీ రంగంలో మార్పులు చేర్పులు అవసరం అని కూనంనేని సాంబశివరావు అభిప్రాయ పడ్డారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. అనంతరం.. కుటుంబ సభ్యులను బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మరోవైపు.. బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడుతూ.. గతం కంటే కొంత బెటర్‌గా ఉన్నాడన్నారు. బాలుడు పూర్తిగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మరోవైపు.. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్ ను సీపీఎం నేతలు పరామర్శించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నేతలు ఆడ నరసింగరావు, శ్రీనివాస్ రెడ్డి కిమ్స్‌కి చేరుకుని శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. కిమ్స్ ఆస్పత్రికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వచ్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను చూసి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

# థియేటర్ ఘటనలో రాజకీయాలు మానాలి

### అల్లు అర్జున్‌కు వేధింపుల వెనక మరో మతలబు

### సిఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ ఎంపి డికె అరుణ

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**



సంధ్య థియేటర్ తొక్కిసలాట దుర్ఘటన అంశాన్ని రాజకీయం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో సినీ పరిశ్రమపై ప్రభుత్వ వేధింపులుగా భావించాల్సి వస్తుందని భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అభిమానులుగా వెళ్లిన కుటుంబంలో తల్లి రేవతి చనిపోవడం, కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడం బాధాకరమన్నారు. సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉండాలన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో ఆలోచించకుండా ముగింపు పలకాలని కోరారు. ఇకపోతే అల్లు అర్జున్, ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేధించడం వెనుక అసలు మతలబు వేరే ఉందని.. అది త్వరలో తేలుతుందంటూ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి కక్ష సాధింపు దోరణిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. అసెంబ్లీలో అసలు సమస్యలు లేవన్నట్లు ఎంఐఎం వాళ్ళతో అడిగించుకుని మరీ సీఎం సభలో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు పంపించే అంశంలో ఎక్కడో చెడిందని.. అందుకే అల్లు అర్జున్‌ను టార్గె÷ట్ చేసినట్లు ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కచ్చితమైన కారణం ఉంటుందన్నారు. మంత్రి సీతక్క తెలుసుకోవాల్సిన అంశం ఏంటంటే పోలీసులను హీరోలుగా చూపిస్తూ చాలా సినిమాలు వచ్చాయన్నారు. ఏడాదిలో ఇచ్చిన హామీలపై జనం ఎక్కడ అడుగుతారో అని రేవంత్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అల్లు అర్జున్ ఇంటి మీద దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన ఇంటి మీద దాడి చేసిన వాళ్ళల్లో రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం వాళ్ళే ఉన్నారని తెలిపారు. అంటే దీని వెనక ఇంకా ఏదో బలమైన కారణం ఉందని సందేహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి కానీ ఇలా చిల్లర పాలిటిక్స్ చేయద్దు అంటూ ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

# బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

### డిసెంబర్ 26, 27 తేదీల్లో నిర్వహణ

### నవ్ సత్యాగ్రహ బైఠక్ అని నామకరణం

### మహాత్ముడు తొలిసారి బెలగావి నుంచే బాధ్యతలు

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడి

**న్యూఢిల్లీ,డిసెంబర్24తెలుగు వెలుగు :**

జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేదికపై ఈ సారి సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడించారు. డిసెంబర్ 26, 27 తేదీల్లో కర్ణాటకలోని బెలగావి వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాలు బెలగావిలో జరగనున్నాయని తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేసీ వేణుగోపాల్ విలేకర్లతో మాట్లాడుతూ.. సమావేశాలను నవ్ సత్యాగ్రహ బైఠక్ అని పిలుస్తున్నామని పేర్కొన్నారు. ఇక డిసెంబర్ 27వ తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఆయన వివరించారు. ఇక 27వ తేదిన మధ్యాహ్నం 2.30 గంటలకు మహాత్మాగాంధీ నగర్‌లో ఈ సీడబ్ల్యుసీ సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరుకానున్నారని తెలిపారు. 1924, డిసెంబర్ 26వ తేదీన మహాత్మా గాంధీ నేతృత్వంలో కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వంద ఏళ్ళ అనంతరం అదే స్ఫూర్తితో ఈ సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖలతోపాటు దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చించనున్నారు. అలాగా ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకొంది. దీంతో భవిష్యత్తులో పార్టీ అనుసరించవలసిన వ్యూహంపై చర్చించనున్నారు. అధికార ఎన్డీయేను ఎలా ఎదుర్కోవాలి... రానున్న ఢిల్లీ అసెంబ్లీలో ఒంటరిగా బరిలో దిగుతోన్న వేళ.. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై ఈ సందర్భంగా పార్టీ నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయ్యాలని.. అలాగే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. అలాంటి వేళ.. పార్లమెంట్‌లో రెండు రోజుల పాటు దీనిపై చర్చను ఏర్పాటు చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశాయి. ఆ క్రమంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల దాడితోపాటు నిరసనలు సైతం చేపట్టారు.




# నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

### కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు

**విశాఖపట్టణం,డిసెంబర్24తెలుగు వెలుగు :**

పశ్చిమ మధ్య, దానిని ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి ఈ అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతం, దానిని నానుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవనున్నాయి. నేడు అల్లూరి అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురవనున్నాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. బుధవారం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని జగన్నాథ్ కుమార్ తెలిపారు. కోస్తా తీరం వెంబడి గంటకి 35 నుంచి 45 కిలోమీటర్లు, గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. కోస్తా ఆంధ్ర తీరంలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నేడు, రేపు కోస్తా తీరంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదాపు 5-6 రోజులుగా మత్స్యకారులు వేటకు వెళ్లడం లేదు. మరో 3-4 రోజులు కూడా పడవలు ఒడ్డుకే పరిమితం కనున్నాయి. ఇక భారీ వర్షాలు కురిసే జిల్లాలలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.



# అసెంబ్లీలో సమస్యలే లేనట్లు.. పుష్పపై చర్చా?

### రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్టులు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సీపీ , పోలీస్ శాఖ అల్లు అర్జున్ హౌస్ అరెస్ట్ విషయంలో సమాధానం చెప్పాలని అన్నారు. సచివాలయానికి 100 అడుగుల దూరంలో ఉన్న అంబేద్కర్ జయంతి , వర్ధంతిలకు దండ వేసే తీరిక రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. దేశంలో అతి పెద్ద విగ్రహం ఉందని. ఈ విగ్రహం ఎవరైనా పెట్టొచ్చు కానీ దాని విషయంలో రేవంత్‌రెడ్డి తీరు సరిగా లేదని చెప్పారు. అంబేద్కర్ విషయంలో రేవంత్ అనుసరిస్తున్న తీరును కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయరని అన్నారు. వివేక్ , వీహెచ్ లాంటి నేతలు ఎందుకు ఈ విషయంపై మౌనంగా ఉంటున్నారని ఎంపీ రఘు నందన్ రావు ప్రశ్నించారు.



# బైపాస్ రోడ్డు నిర్మాణంలో అలసత్వం

## గత ప్రభుత్వ విధానాలపై పెమ్మసాని ఆగ్రహం

**అమరావతి,డిసెంబర్24తెలుగు వెలుగు :**

గత సిఎం జగన్మోహన్ రెడ్డి అపరిపక్వ విధానాలు, అమరావతి పై కక్ష పూరిత వైఖరి, అవగాహన లేమి, దూరదృష్టి లేకపోవడం వల్ల విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు నిర్మాణంలో మరింత జాప్యం జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు పనుల పురోగతిని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి మంగళవారం రాజధాని అమరావతి పరిధిలోని వెంకటపాలెం వద్ద ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. విజయవాడ బైపాస్ పనులకు సంబంధించి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారం ప్రతి రెండు కిలోమీటర్ల కి అండర్ పాస్ మార్గాలు వేయాల్సి ఉండగా, రాజధాని అమరావతి మహా నగర నిర్మాణం జరుగుతున్నందున ప్రజా రవాణా సౌకర్యార్థం ప్రతి కిలోమీటర్ కు ఒక అండర్ పాస్ ఉండేలా 2014-19 మధ్యలో టిడిపి ప్రభుత్వం నేషనల్ హైవే నుంచి అనుమతులు పొందింది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనుమతులను తుంగలో తొక్కి, పాత నిబంధనల మేరకే రోడ్డు నిర్మాణ పనులు కొనసాగించమని అధికారులకు ఆదేశించింది. రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతున్నందున భవిష్యత్ లో జనాభా పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి కిలోమీటర్ కు ఒక అండర్ పాస్ ఉండేలా నేషనల్ హైవే అధికారులను ఒప్పించారని, జగన్ మోహన్ రెడ్డి అందుకు విరుద్ధంగా వ్యవహరించారని మంత్రి అన్నారు. రోడ్డు నిర్మాణం ఏప్రిల్ కి పూర్తి కావాల్సి ఉండగా, జగన్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల మరో ఏడాదిన్నర వరకు ఈ నిర్మాణాలు ఆలస్యం కావడంతో పాటు అనుకున్న విధంగా రోడ్డు నిర్మాణం జరిగేందుకు అదనంగా రూ . 450 కోట్లు వ్యయం చేయాల్చి వస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ఇలా ఆలస్యం, ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతో రహదారి నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. రోడ్డు నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఇంకా ఇవ్వవలసిన పరిహారంతో పాటు చిన్న చిన్న సమస్యలను అధికారులు, ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ఎ అదనపు కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్, ఎన్ హెచ్ పి డి పార్వతీశం, అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సి ఈ ప్రభాకర్, నవయుగ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ రమేష్, మేనేజర్ రామకృష్ణ, ఆదాని సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీరామ్ మూర్తి, ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ కన్సల్టింగ్ టీం లీడర్ బసవేశ్వర రావు, రైతులు బెల్లంకొండ నరసింహారావు, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్ పాల్గొన్నారు.



# జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**శ్రీకాకుళం,డిసెంబర్24తెలుగు వెలుగు :**

జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. నాటి ప్రభుత్వ వైఫల్యాలు నేటికీ వెంటాడుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో దిశా సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు. జలజీవన్ మిషన్, హౌసింగ్ పథకాల్లో అధికారిక లెక్కలకు క్షేత్ర స్థాయి పనులకు పొంతన లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు. రాష్ట్రం, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉండటం ఏపీకి ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు. అటల్ బీహారీ వాజపేయి జయంతి కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. వాజ్‌పేయి మంచి సంస్కరణ వాది అని చెప్పారు. చంద్రబాబు, వాజపేయి కాంబినేషన్లో అనేక సంస్కరణలకు నాంది పలికారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.




# జనవరిలో సీఎం దావోస్ పర్యటన

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జనవరిలో స్విట్జర్లాండ్ లో వెళ్లనున్నారు. 2025 జనవరి 20 నుంచి 24 వరకు స్విట్లర్జాండ్ లో పర్యటిస్తారు. దావోస్ లోని ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. సీఎం దావోస్ పర్యటనకోసం రూ.12కోట్ల 30లక్షల ను ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణకి పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ లో పర్యటిస్తున్నారు .సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సదస్సులో ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించనున్నారు.



# ముగిసిన అల్లు అర్జున్ విచారణ

## తండ్రి అరవింద్‌తోకలసి హాజరు

## అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు

## మళ్లీ పిలిస్తే అందుబాటులో ఉండాలన్న పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్24 తెలుగు వెలుగు :**

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు. ఇదిలాఉండగా.. అల్లు అర్జు÷-న్‌కు కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసులు కోరనున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో బెయిల్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. కాగా, విచారణ అనంతరం అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్ నుంచి జూబ్లీహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఎస్కార్ట్ వాహనంతో చిక్కడపల్లి పీఎస్ నుంచి తన ఇంటికి వెళ్లారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి. ఘటన జరిగిన సమయంలో స్పాట్‌లోనే ఉండడంతో రమేష్ కుమార్ ఈ విచారణలో కీలకంగా మారారు. అసలు ఈ రోజు థియేటర్‌లో ఏం జరిగిందో ఆదివారం ఆయన కళ్లకు కట్టినట్టు వివరించారు. ఘటన జరిగిన రోజు తామంతా సంధ్య థియేటర్ దగ్గరే ఉన్నామని, రేవతి చనిపోయిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పడానికి వెళితే అతడి మేనేజర్ అడ్డుకున్నాడని తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని,



అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఇదిలా వుంటే అల్లు అర్జున్ కేసు విషయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. ఈ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు.. హీరో అల్లు అర్జున్ వెను ఓ మహా శక్తి ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే అల్లు అర్జున్ కేసు వ్యవహారం తెలుగు రాష్టాల్లోన్రే గాక.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సమసిపోయిందనుకున్న వ్యవహారం.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో మరింత రచ్చ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం నాడు చిక్కడపల్లి పోలీసులు.. హీరో అల్లు అర్జున్‌ను పీఎస్‌కు పిలిచి మరీ విచారించారు. పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. అల్లు అర్జున వెనుక ఓ శక్తి ఉందన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ సర్కార్‌ను కూల్చడానికి పెద్ద ప్లాన్ వేశారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఈ వారం రోజుల్లోనే బీఆర్ఎస్, బీజేపీలు తాము అనుకున్న పనిని చేయాలను కుంటున్నాయని ఆరోపిపంచారు. అల్లు అరవింద్ ఫ్యామిలీని కాపాడటానికి ప్రతిపక్షాలు ఉన్నాయని.. పక్క రాష్ట్రాల నుంచి సైతం అల్లు అర్జున్‌కు మద్దతిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ, బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమేనని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరికి అండగా నిలిచిన వారే నిజమైన తెలంగాణ వాదులు అని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీ పక్షాన నిలబడిన వారు తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారంటూ అద్వకేట్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు చేసినందుకు తనపై ఎలాంటి కేసులు పెట్టినా ఎదుర్కొంటానని ప్రకటించారు.

# ప్రక్షాళన దిశగా ఏపీ ఫైబర్ నెట్

## అడ్డగోలు నియామకాల్లో 410మంది తొలగింపు

## రామ్‌గోపాల్ వర్మకు చెల్లించిన రూ.1కోటి15లక్షల వాపస్‌కు నోటీస్

## ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి

**అమరావతి,డిసెంబర్24 తెలుగు వెలుగు :**

ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు ఉండటంతో కార్పొరేషన్‌లో 410 మంది ఉద్యోగులను తొలగించే విధంగా కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నామన్ని ÷బైర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి స్పష్టం చేశారు. ఫైబర్ నెట్‌లో 410 మంది ఉద్యోగులను తొలగించటానికి నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. 2016-19 మధ్య 108 ఉద్యోగులతో నడిపామని.. 10 లక్షల కనెక్షన్లు అప్పట్లో ఉన్నాయని.. 2019-24 మధ్య వైసీపీ సమయంలో ఉద్యోగులను 1360కి పెంచారని.. అయినా సంస్థ బిజినెస్ పెరగలేదు, నష్టాలు వచ్చాయని ఆయన తెలిపారు. కనెక్షన్లు ఐదు లక్షలకు పడిపోయాయని జీవీ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో వచ్చిన ఉద్యోగులు అందరూ ఎంపీ అవినాష్ రెడ్డి సహా మరికొందరు నేతల సిఫార్సుతో వచ్చారని.. అవసరం లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిపారని ఆయన విమర్శించారు. ఆఫర్ లెటర్, అపాయింట్‌మెంట్ కూడా లేకుండా ఉద్యోగాలు ఇచ్చారని మండిపడ్డారు. లీగల్ సర్వీస్ కూడా మొత్తం పరిశీలించామని ఆయన తెలిపారు. ఉద్యోగస్తుల విషయంలో ఇబ్బంది లేదని.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉద్యోగులను మాత్రమే తొలగిస్తున్నామన్నారు. అడ్డగోలుగా తొలగించటం చేయటం లేదన్నారు. ఎగ్జిట్ ఫార్మాట్ ద్వారా ప్రొసీజర్ ద్వారా మాత్రమే ఉద్యోగుల తొలగింపు చేస్తున్నామన్నారు. 410 మంది ఉద్యోగులను ప్రొసీజర్ ప్రకారం మాత్రమే తొలగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఉద్యోగాలు ఇక్కడ ఉంటాయి తప్ప.. ఉద్యోగులు ఎక్కడో ఉంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షతో ఉద్యోగాలు



తొలగించటం లేదన్నారు. ప్రొసీజర్ ప్రకారం నియామకాలు జరగటం లేదని.. 2 వేల కోట్లకు పైగా అప్పులు సంస్థకు ఉన్నాయని మండిపడ్డారు. ఉద్యోగం తొలగింపుకు గురైన వారు ఎక్కువ చేస్తే వారి నుంచి జీతాల రికవరీతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. జీతాలు ఇచ్చిన వారు ఎవరైనా వివరణ కోసం నోటీసు ఇస్తామన్నారు. మాజీ ఎండీ నుంచి రికవరీ చేయటానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రామ్ గోపాల్ వర్మ వ్యూహం సినిమా చెల్లింపులపై ఛైర్మన్ జీవీ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో రాంగోపాల్ వర్మకు రూ.1కోటి15లక్షల రూపాయలు అక్రమంగా చెల్లించారని అన్నారు. రాంగోపాల్ వర్మ కు నోటీసులు ఇచ్చి డబ్బు చెల్లించేందుకు 15రోజులు సమయం ఇచ్చామన్నారు. నిర్ణీత గడువులోగా డబ్బు చెల్లించకపోతే వర్మపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. మరో 200 మంది ఉద్యోగుల అపాయింట్‌మెంట్లను పరిశీలిస్తున్నామని.. 200 మంది ఉద్యోగులను మరికొద్దిరోజుల్లో తొలగింపునకు చర్యలు ఉంటాయన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 370 దరఖాస్తులు

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 370 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 107, విద్యుత్ శాఖ కు సంబంధించి 80, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 65, ప్రవాసి ప్రజావాణి సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 114 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

## రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు

## కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.



# సామాన్యుడి నుంచి అసామాన్య దర్శకుడిగా ఎదుగుదల

**చిత్రసీమలో బెనగల్‌ది ప్రత్యేక పేజీ**

**హైదరాబాద్,డిసెంబర్24**

**తెలుగు వెలుగు :**

శ్యామ్ బెనగ్ తెలుగు వాడన్న సంగతి చాలాయందికి తెలియదు. ఆయన ఓ బెంగాలీ దర్శకుడని అంతా నమ్ముతున్నారు. నిజానికి ఆయన పుట్టింది హైదరాబాద్‌లోనే . అయితే తన సినిమాల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం మనకు గర్వకారణం. ఎన్నో ఉదాత్త సినిమాలు నిర్మించిన శ్యామ్ తన చరిత్రను చిత్రసీమలో లిఖించుకున్నారు. ఆయన సినిమాల్లో హంగులు ఆర్భాటాలు, భారీ తారాగణాలు, భారీ సెట్లు కనిపించవు. బలమైన కథలు మాత్రమే కనిపిస్తాయి. ఆయన సినిమాల్లోని మహిళా పాత్రలు శక్తిమంతంగా ఉంటాయి. శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధత ఆయన నమ్మిన జీవిత సూత్రాలు. అందుకు తగ్గట్టుగానే ఆయన సినిమాలు రూపొందాయి. తెలంగాణ ఆత్మను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు ఆయన. రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల జోలికి పోకుండా సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలను చర్చిస్తూ శ్యామ్ తీసిన చిత్రాలు ఓ వర్గం ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన రూపొందించిన 'అంకుర్', 'నిషాంత్', 'సుస్మన్', 'మండి', 'వెల్ డన్ అబ్బా' చిత్రాల నేపథ్యం తెలంగాణ కావడం విశేషం. పేరున్న నటీనటుల జోలికి పోకుండా కొత్త తారలకు అవకాశాలు ఇస్తూ సినిమాలు రూపొందించారు శ్యామ్ బెనగల్. స్మితా పాటిల్, షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, ఓం పురి వంటి తారలు శ్యామ్ బెనగల్ చిత్రాలతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అవార్డులు పొందారు. సినిమా టికెట్లు మూస ధోరణికి భిన్నంగా అడుగులేసిన దర్శకుడు తాను నమ్మిన యథార్థ, వృథార్థ కథల్ని రాజీ పడకుండా తెరపైకి తీసుకొచ్చిన ఘటికుడు... శ్యామ్ బెనెగల్. తన కథల్లోని పాత్రలకి తగ్గ నటులు దొరకడానికి ఒకొక్కసారి నెలలు పడతాయి.. తాను అనుకున్నట్టుగా సినిమాని తెరపైకి తీసుకొచ్చే క్రమంలో ఏళ్లు గడిచిపోతుంటాయి... అయినా సరే వెనక్కి తగ్గకుండా తన ఊహల్లోని సినిమాని అచ్చంగా తెరపైకి తీసుకొచ్చి ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నారు... శ్యామ్ బెనెగల్. హైదరాబాద్ తిరుమలగిరిలోని తన ఇంటి దగ్గరి గారిసన్ థియేటర్... అక్కడ వారానికి మూడు చొప్పున చూసిన పలు భాషల సినిమాలు... ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫరైన తన తండ్రి కెమెరాతో చేసిన ప్రయోగాలే ఆయనకి దర్శకత్వంలో తొలి గురువు స్కూల్‌కి వెళ్లినా సినిమానే... కళాశాలలోనూ సినిమా ఊసులే... ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం.ఎ పూర్తి చేశాక ఆయన తన కలల కోసం ముంబయి పయనమయ్యారు... చదువుకునే వయసులోనే కెమెరాతో ప్రయోగాలు చేయడం మొదలుపెట్టిన ఆయన వారానికి మూడు సినిమాలు చూస్తూ దర్శకత్వం కలలు కన్నారు. ఆ అభిరుచితోనే కళాశాలలో స్నేహితులతో కలిసి ఫిలిం సొసైటీని స్థాపించారు. ఎంఏ పూర్తి చేశాక తన బంధువైన గురుదత్ స్ఫూర్తితో దర్శకుడు కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముంబయి వెళ్లారు. వాణిజ్య ప్రకటనలు రూపొందిస్తూనే... అంధకారంలో అలమటిస్తున్న అభాగ్య బాల కార్మికుల దైన్యస్థితి నేపథ్యంలో 'ఏ ఛైల్డ్ ఆఫ్ ది స్ట్రీట్' డాక్యుమెంటరీని రూపొందించారు. తన కెరీర్‌కి అదొక మలుపు. ఆ తర్వాత తన అసలైన గమ్యాన్ని అందుకోవాలని 'అంకుర్' స్క్రిప్ట్ తయారు చేసుకున్నారు. ఈ కథని సగటు సినిమాల్లా చెప్పాలనుకునుంటే దర్శకుడిగా శ్యామ్ బెనెగల్ కల ఎప్పుడో నెరవేరేది. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించిన ఆయన పడికట్టు సూత్రాలకి భిన్నంగా అడుగులేశారు. తాను పుట్టి పెరిగిన వాతావరణం, నిజాం కాలం నాటి పల్లె పట్టు జనజీవితం నేపథ్యంగా, దక్కనీ ఉర్దూ సంభాషణలతో వాస్తవాన్ని ప్రతిబింబించేలా 'అంకుర్'ని రూపొందించారు. 1974లో 'అంకుర్'



విడుదలైంది. కొత్తతరం సినిమాగా ప్రేక్షకులకు చేరువైంది. ఆర్థిక విజయంతోపాటు, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాల్ని కైవసం చేసుకొంది. తన ఊహల్లోని పాత్రలకు అచ్చంగా సరిపడే నటీనటుల్ని ఎంపిక చేయడంలో రాజీపడని దర్శకుడు శ్యామ్ బెనెగల్. నసీరుద్దీన్ షా, సాధు మెహర్, ఓంపురి, అమ్రిష్ పురి, అనంత్‌నాగ్, గిరీశ్ కర్నాడ్, షబానా అజ్మీ, స్మితాపాటిల్, ప్రియా తెందూల్కర్, వాణిశ్రీ (అనుగ్రహం), పల్లవిజోషి, సులభాదేశ్ పాండే తదితర నటులు శ్యామ్ బెనెగల్ ఊహల్లోని పాత్రల్లో ఒదిగిపోయారు. ఆయన తొలినాటి చిత్రాల్లో ఒక కొత్తదనాన్నీ, వైవిధ్యాన్ని, విభిన్నమైన కథాగమనాన్నీ చూపించడంలో నటీనటుల ఎంపిక ఎంతో దోహదం చేసింది. 'అంకుర్'లో కీలకమైన లక్ష్మి పాత్ర కోసం శ్యామ్ ఎందరినో పరిశీలించారు. ఎవరూ నచ్చలేదు. కారణం పాత్రలో ఒదిగే రూపురేఖలతో పాటు సంభాషణలు దక్కనీ ఉర్దూను మాట్లాడగలిగే నటి లభించకపోవడమే! ఆ సమయంలో ప్రముఖ కవి కైఫీ అజ్మీ కుమార్తె షబానా అజ్మీ పేరును ఎవరో సూచించారు. అలా ఆమెని ఎంపిక చేసుకుని పలు చిత్రాల్లో అవకాశాలు ఇచ్చారు. 'నిశాంత్'లోని రుక్మిణి పాత్రకోసం దూరదర్శన్లో మరాఠీ వార్తలు చదివే స్మితా పాటిల్‌ని ఎంపిక చేసి ఆమెని ఒప్పించారు. స్మితాపాటిల్ సినిమా జీవితానికి బాటలు వేశారు. హోమీబాబా ఫెలోషిప్ ద్వారా బ్రిటన్, జపాన్, అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించి చిత్ర నిర్మాణంలో సాంకేతిక నైపుణ్యాన్ని, మెళకువల్ని ఆకళింపు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ సినీ రంగ పోకడల్ని అర్థం చేసుకోవడమే కాక.. వాస్తవిక చిత్రాల ఔన్నత్యాన్ని గుర్తించారు. చదువుకునే రోజుల్లో సత్యజిత్ రే సినిమాలు నింపిన ప్రగతి శీల భావనలు.. తెలంగాణ పోరాట కాలంలో విద్యార్థి ఉద్యమాలతో అలవడిన అభ్యుదయ భావాలు ఆయనపై బలంగా ప్రభావం చూపించాయి.ఆయన తీసిన ప్రతి సినిమాదీ ఓ ప్రత్యేకతే.శ్యామ్ పూర్తి పేరు బెనగళ్ల శ్యామసుందర్‌రావు. ఆయన తండ్రి శ్రీధర్ బెనగల్ కర్నాటకకు చెందిన వారు. కొంకణి మాట్లాడే చిత్రాపూర్ సారస్వత బ్రాహణ కుటుంబం వారిది. సికిందరాబాద్ తిరుమలగిరిలో ఒక స్టూడియో కూడా ఉంది. ఓల్డ్ ఆల్వాల్‌లో ఉన్న ఇంట్లో కొన్ని రోజులు గడిపారు శ్యామ్. ప్రస్తుతం ఆ ఇల్లు శిధిలావస్థలో ఉంది. శ్యామ్ సోదరుడి కుమారుడు శ్రీధర్ ఇప్పుడు ఆల్వాల్‌లోనే ఉంటున్నారు. శ్యామ్ బెనెగల్ అల్వాల్ నుంచి రోజూ సైకిల్ మీద బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాలకు వెళ్లేవారు. అలా సైకిల్ తొక్కడం లో అనుభవాన్ని సంపాదించిన ఆయన సైకిల్ పోటీల్లోనూ ఛాంపియన్‌గా నిలిచారు.

# పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

**హైదరాబాద్, డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నీని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ అల్లు అర్జున్‌ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగారు. విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్నీ చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్‌ను సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలిసింది. అక్కడ సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్,డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**

భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.



# ఆ ఒక్క సంఘటనతోనే వెళ్లిపోతారా?

**టాలీవుడ్ తరలిపోతుందంటూ. .బ్లాక్‌మెయిల్ ప్రచారాలు**

**హైదరాబాద్,డిసెంబర్24**

**తెలుగు వెలుగు :**

పుష్ప-2 విడుదల, సంధ్య థియేటర్ ఘటన ఇప్పుడు టాలీవుడ్‌ను వణికిస్తోంది. దీంతోకొందరు టాలీవుడ్ ఆంధ్రప్రేదశ్ కు తరలి వెళ్లిపోతుందని గత వారం రోజుల నుంచి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇదంతా ఓ పథకం ప్రకారం బ్లాక్‌మెయిల్చేసే ప్రచారంగా చూడాలి.తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో పాతుకుపోయిది . మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. ఇండస్ట్రీ అంటే ఒక్క షూటింగ్ కాదు. ఆ షూటింగ్ కథకు అవసరంగా ఎక్కడైనా జరుగుతుంది. ఏపీలో జరుగుతుంది.. అమెరికాలో కూడా జరుగుతుందని చెబుతున్నారు. ఇంకెక్కడైనా ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందవచ్చు కానీ ఇక్కడి నుంచి పోయి అక్కడ స్థిరపడుతుందని ఎవరూ అనుకోలేరు. ఏపీలో సినీ ఇండస్ట్రీ డెవలప్ కావాలంటే ఎన్నో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాల్సి ఉంది. అది ప్రభుత్వం చేతుల్లో లేదు. అవకాశాల్ని బట్టి డెవలప్ కావాలి. అంటే.. ఇండస్ట్రీ హైదరాబాద్ నుంచి కదిలే అవకాశం లేదు.కానీ ఏపీలో అభివృద్ధి చెందవచ్చు. ఆ అభివృద్ధి హైదరాబాద్ లో సినీ ఇండస్ట్రీపై ఎలాంటి ప్రభావం చూపదని అంటున్నారు.ఒకప్పుడు అరవై రోజుల్లో సినిమా తీసేసేవారు. ఎక్కువగా స్టూడియోల్లో షూటింగులు జరిగిపోయేవి . రాను రాను సినిమాల తీరు మారిపోయింది. ఇప్పుడు స్టూడియోల్లోనూ దాదాపుగా అన్ని సినిమాలుక ప్రత్యేకమైన సెట్లు వేస్తున్నారు. ఔట్ డోర్ షూటింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ప్రి ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం హైదరాబాద్ నుంచే సాగుతుంది. ఇండస్ట్రీ ఓ విలక్షణమైనది . సినిమా రంగానికి చెందిన వారు ఒకరిద్దరికి సమస్యలు వచ్చినప్పుడు ఇలా వ్యాఖ్యానించడం కామనేనని కానీ..ఒక్కరు కూడా కదలరని అంటున్నారు. దీనికి సాక్ష్యం ప్రముఖ నిర్మాత నాగవంశీ వ్యాఖ్యలే. తాను ఏపీకి వెళ్లి ఏం చేస్తానని నిర్మోహమాటంగా ఆయన ప్రకటించేశారు. సినీ పరిశ్రమను ఏపీలో విస్తరించడానికి తన వంతు సహకారం అందిస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తాజాగా జరుగుతున్న పరిణామాలతో సినిమా ఇండస్ట్రీకి ఏపీ స్వాగతం పలుకుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. అంతకు ముందు నుంచే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇండస్ట్రీ ఏపీకి వెళ్లిపోవాలని సలహాలివ్వడం ప్రారంభించారు. ఈ పరిణామాలతో ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అన్న ప్రచారం ఊపందుకుంది. ఏపీకి ఫిల్మ్ ఇండస్ట్రీ అనే ప్రచారంతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు కూడా తీవ్రంగానే స్పందించారు. తమకు సినీ పరిశ్రమపై ఎందుకు కోపం ఉంటుందని ప్రశ్నించారు. అర్జున్ విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని .. సినిమా రంగానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెబుతున్నారు. ఏపీకి సినీ పరిశ్రమ అని ప్రచారం చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆలా మాట్లాడుతున్న వారిపై ఘాటు విమర్శలు




చేశారు. మరో వైపు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి కూడా అదే చెబుతున్నారు. ఇండస్ట్రీ ఎక్కడికి పోదని స్పష్టం చేశారు.

# పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్

**సోషల్ మీడియా ప్రచారాలను కొట్టేసిన ట్రాఫిక్ పోలీసులు**

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్ అంటూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న మేసేజ్‌లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. ఆ మేసేజ్ లు నకిలీవని, సిటిజన్లు ఎవరూ నమ్మొద్దు.. వాటిని షేర్ చేయొద్దని స్పష్టం చేశారు. ఫేక్ మేసేజ్ లో హైదరాబాద్ లో పెండింగ్ లో ఉన్న వెహికల్ చలాన్లపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు రాసి ఉంది.. బైక్ లపై 80 శాతం తగ్గింపు, కార్లపై 60 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఈ ఆఫర్ డిసెంబర్ 26 నుంచి 2025 జనవరి 10 వరకు చెల్లుబాటు అవుతుందని తప్పుడు ప్రచారం సాగుతోంది. దీనిపై ట్రాఫిక్ పోలీసులు స్పందిస్తూ ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్ట్ డిపార్ట్ మెంట్ నుంచి వచ్చింది కాదని.తప్పుడు ప్రచారం.. ఎవరూ నమ్మొద్దు అని ట్వీట్ లో స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ డిపార్టుమెంట్ వాహనదారులకు డిస్కౌంట్ ఆఫర్లను అందించింది. 2023 డిసెంబర్ లో ప్రకటించి 2024 ఫిబ్రవరి 15న ఆఫర్ ను ముగించింది. అదే విధంగా 2022 మార్చిలో కూడా ప్రకటించింది. 2022 మార్చి 31 నుంచి ఏప్రిల్14 వరకు ఈ ట్రాఫిక్ చలాన్ ఆఫర్ ను అందించబడింది. ఇలాంటి ఫేక్ న్యూస్ ఎవరూ నమ్మొద్దు.. షేర్ చేయొద్దు.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.




# చదువుకున్న మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

**గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం**

**వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు అవకాశం**

**గృహిణులుగా మిగిలి పోకుండా మహిళలకు ఉపాధి అవకాశాలు**

**సమీక్షలో చంద్రబాబు కీలక నిర్ణయం**

**అమరావతి,డిసెంబర్24**

**తెలుగు వెలుగు :**

గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది. కో వర్కింగ్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణులుగా మిగిలిపోకూడదని, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని.. వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్



యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశిరచారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు

## మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 24 తెలుగు వెలుగు :**



ధాన్యం కొనుగోళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ సవాలక్ష కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ప్రముఖుల క్రిస్మస్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

క్రిస్మస్‌ను పురస్కరించుకుని ప్రజలకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు సర్వమానవాళికి శ్రేయస్కరం అన్నారు. అవి ఎప్పటికీ అనుసరణీయమని అన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాపులను సైతం క్షమించిన క్రీస్తు మానవాళికి ఆదర్శం అని పేర్కొన్నారు. విద్వేషాన్ని వీడి వివేకంతో జీవించాలనేదే క్రీస్తు బోధనా సారాంశం అని చెప్పారు. విశ్వశాంతిని కాంక్షించే పరోపకారులకు యేసు బోధనలు అనుసరణీయం అని పేర్కొన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ మైనార్టీలకు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని కెసిఆర్ గుర్తు చేశారు. సర్వమత సమానత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించింది.. క్రిస్మస్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని కేసీఆర్ తెలిపారు.

# ఇంజిన్ రూమ్‌లో పేలుడు ఘటన

## మధ్యధరా సముద్రంలో రష్యా నౌక మునక

**మాస్కో,డిసెంబర్24తెలుగు వెలుగు :**

రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దానినుంచి సిగ్నల్ అందింది. వ్లాదివొస్తోక్ పోర్ట్‌లో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధ సామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈ నౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈలోగా ప్రమాదం జరిగి నౌక మునిగిపోవడం గమనార్హం.



# కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

## లోయలో పడ్డ ఆర్మీవాహనం

## ఐదుగురు జవాన్ల మృతి

**శ్రీనగర్,డిసెంబర్24తెలుగు వెలుగు :**

జమ్మూకాశ్మీర్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. 300 అడుగుల లోయలో ఆర్మీ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 5 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న జమ్మూకాశ్మీర్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు.మంగళవారం జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్‌లో ఆర్మీ ట్రక్కు రోడ్డుపై వెళ్తుండగా హఠాత్తుగా అదుపు తప్పి 300 అడుగుల లోయలో పడిపోయినట్లుగా సమాచారం. ఘటనాస్థలిలో ఐదుగురు సైనికులు మరణించగా, పలువురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని బనోయికి ఆర్మీ వాహనం వెళ్తుండగా ఘరోవా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన మృతులకు ఇండియన్ ఆర్మీ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఎక్స్ ట్విట్టర్‌లో సానుభూతిని తెలియజేసింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, గాయపడిన సిబ్బందికి వైద్యసేవలు అందిస్తున్నామని ఆర్మీ తెలిపింది.



# దేశవ్యాప్తంగా క్రిస్మస్ శోభ

## పండగలో క్రిస్మస్ ట్రీకి ప్రత్యేకత

## ఒక్కోదేశంలో ఒక్కోలా పండగ నిర్వహణ

**విజయవాడ,డిసెంబర్24 తెలుగు వెలుగు :**

క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనినిస్తోంది. మిగతా పండుగలకన్నా క్రిస్మస్ కాస్త ప్రత్యేకం. ఎందుకంటే క్రిస్మస్ వేడుకలను కచ్చితంగా ఇలానే జరుపుకోవాలనే నియమాలేమీ ఉండవు. కొన్ని దేశాల్లో క్రిస్మస్‌కు పదిపదిహేను రోజుల ముందు నుంచే వేడుకలు మొదలైతే, కొన్ని దేశాలు పండుగ తర్వాత కూడా అందరిలో ఆ ఆనందాల్ని నింపుతాయి. ఈ పండుగలో ప్రధానంగా కనిపించేది క్రిస్మస్ ట్రీ. ప్రతీ ఇంట్లో క్రిస్మస్ ట్రీని రకరకాలుగా అలంకరించి, దీపాల వెలుగులతో నింపేస్తుంటారు. అయితే క్రిస్మస్ ట్రీ అన్నిచోట్ల ఒకేలా ఉండదు. ఒక్కో దేశంలో ఒక్కో ప్రత్యేకతతో ఉంటుంది. అంతేకాదు, కొన్ని దేశాల్లో ట్రీ తోపాటు క్రిస్మస్ జరుపుకునే విధానం కూడా వేరేగా ఉంటుంది. ఐర్లాండ్‌లో పిల్లలు క్రిస్మస్‌ను వేరే తీరులో జరుపుకుంటారు. ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు తమ పడక గది కిటికీ పక్కన షూ పెట్టి నిద్రపోతారు. మర్నాడు ఆ ప్రదేశంలో వారికి ఒక క్రిస్మస్ గిఫ్ట్ ఉంటుందని నమ్ముతారు. ఆ గిఫ్ట్ సైజు అంతకుముందురోజు పిల్లల ప్రవర్తన బట్టి ఉంటుందట. ఇక్కడ క్రిస్మస్ ట్రీని 'ఉలే లాడ్స్' అనే క్రిస్మస్ తాత ఆకారంలో ఉండే బొమ్మలతో, గుండ్రటి బంతులతో అలంకరిస్తారు. ఇటలీలో శాంటాక్లాజ్ కోసం పిల్లలు ఎదురుచూడరు. దానికి బదులు జనవరి 5న 'లా బెఫానా', 'క్రిస్మస్ విచ్' రాక కోసం ఎదురుచూస్తారు. ఇక్కడ క్రిస్మస్ ట్రీని వాళ్లే తయారు చేసిన చిన్నచిన్న బొమ్మలు, క్రాఫ్ట్‌తో అలంకరిస్తారు. ఇక ఆస్ట్రేలియాలో సముద్రపు గవ్వలు, ఫ్రాన్స్‌లో ఫ్రూట్స్, జర్మనీలో కొవ్వొత్తులు, నెదర్లాండ్స్ బిస్కట్స్ ఇలా ప్రపంచ దేశాలన్నీ క్రిస్మస్‌ను తమ సంప్రదాయాలు, జీవనశైలికి అనుగుణంగా రకరకాలుగా జరుపు కుంటాయి. ఇక్కడ కూడా కూడా క్యాండీ స్టిక్స్, స్టార్స్, చా÷-లకెట్స్, కలర్ రిబ్బన్స్ ఉపయోగించి క్రిస్మస్ ట్రీసు



రకరకాలుగా అలంకరించుకోవచ్చు. క్రిస్మస్ అమెరికాలో ముఖ్యమైన పండుగ.రెండు వారాల ముందు నుంచే క్రిస్మస్ సందడి ప్రారంభమవుతుంది. అక్కడ క్రిస్మస్ ట్రీ అలంకరణకు ఎంతో ప్రాధాన్య మిస్తారు. వాళ్లు ముఖ్యంగా పాప్ కార్న్?ని క్రిస్మస్ ట్రీ అలంకరణకు వాడతారు. పూలమాల లాగా పాప్ కార్న్‌ని దారానికి అల్లి దానిని క్రిస్మస్ చెట్టుకి చుడతారు. ట్రీ చుట్టూ రంగు రంగుల లైట్లు అమర్చి వెలుగులతో మెరిసిపోయేలా తయారు చేస్తారు. జపాన్‌లో అయితే క్రిస్మస్‌కు హాలిడే కూడా ఉండదు. అయినా.. అక్కడివాళ్లందరు ఈ పండుగను ఎంతో సరదాగా జరుపుకుంటారు. వీళ్లు క్రిస్మ స్ ట్రీకి అలంకరణగా ఓరిగామి బర్డ్స్ ని వాడతారు. ఈ బర్డ్స్ ని పేపర్‌తో తయారుచేస్తారు. బుల్లి పిట్టల్లాగా ఉండే ఈ బర్డ్స్ ని ఇంట్లోనే తయారు చేస్కోవచ్చు. ఉక్రెయిన్‌లో క్రిస్మస్ వేడుకల్లో అలంకరణ జోష్ బాగా ఉంటుంది. అవి అమెరికాలో జరుపుకునే హాలోవీన్ అలంకరణకు దగ్గరగా ఉంటాయి. అంతేకాదు. క్రిస్మస్ ట్రీలను సాలెగూళ్లతో ఎంతో అందంగా అలంకరిస్తారు. ఇవి మిగతా క్రిస్మస్ ట్రీస్ కన్నా చాలా భిన్నంగా ఉంటాయి. సాలెగూళ్లతో అలంకరించే సంప్రదాయానికి అక్కడి జానపద కథ కారణమని చెబుతారు.

# ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

## తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డిది కీలక భూమిక

## యాదవరెడ్డి పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్24 తెలుగు వెలుగు :**

ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తెరవెనక రాజకీయం నడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై తెర వెనక జరిగిన కీలక విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు. ముల్కీ, నాన్ ముల్కీ నుంచి 2014 తెలంగాణ ఉద్యమం వరకు చరిత్ర తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని పుస్తక రూపంలో తేవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. యుద్ధం వద్దు - శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని హైదరాబాద్ రవింద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికి వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ దైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు.మణిపూర్ లో అంతర్యుద్ధం జరుగుతోందని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటున్నాయని అన్నారు. ఖనిజ సంపద దోచుకునేందుకే రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. ఈ రెండు



అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అన్నారు.భారత దేశం లో జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో కూడా శాంతి నెలకొల్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత ప్రభుత్వం తెలంగాణలో కొన్ని డిఫెన్స్ సంబంధించిన పరిశ్రమలకు అనుమతి ఇచ్చారని అన్నారు. సోషలిస్టు విదానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. యాదవరెడ్డి ఏనాడూ ఏ విషయాన్ని చెప్పుకోలేదని అన్నారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్ధాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

# ఆంధ్రప్రదేశ్-టోయామా మధ్య అవగాహన

## ఒప్పందాన్ని పునరుద్దరించిన ప్రభుత్వం

**అమరావతి,డిసెంబర్24తెలుగు వెలుగు :**

ఆంధ్రప్రదేశ్-టోయామా మధ్య అవగాహన ఒప్పందాన్ని మరోసారి పునరుద్ధరించారు. జపాన్‌లోని టోయామా ప్రాంతానికి చెందిన గవర్నర్ హచిరో నిట్టానేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. మంగళగిరి ఏపీఐఐసీలో ఆంధప్రదేశ్-టోయామా మధ్య ఒక కొత్త అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ హచిరో నిట్టా మీడియాతో మాట్లాడుతూ... 2015లో ఏపీతో ప్రారంభమైన ఈ సహకార సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా ఒప్పందం కుదిరిందని వివరించారు. వాణిజ్య, వ్యాపార రంగాల్లో పరస్పర సహకారం తీసుకుంటామని చెప్పారు. సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకుంటామని అన్నారు. విద్యార్థులు, పరిశోధకుల మధ్య అనుసంధాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిజిటల్ రంగంలో సాంకేతిక సహకారం, ఔషధ తయారీ రంగంలో సహకారం తీసుకుంటామని తెలిపారు. ఆంధప్రదేశ్‌లో ఒక జపనీస్ జెన్ గా÷-డ్గ÷న్ ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాల మధ్య సహకారం,సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారించామని టోయామా గవర్నర్ నిట్టా తెలిపారు.



# తాడేపల్లిలో స్వచ్ఛాంధ్ర కింద ట్రాక్టర్ల పంపిణీ

## చెత్తను వారసత్వంగా ఇచ్చిన జగన్: మంత్రి నిమ్మల

**తాడేపల్లిగూడెం,డిసెంబర్24 తెలుగు వెలుగు**



తెలుగు వెలుగు :చెత్తపై పన్ను వేసిన చెత్త పాలన జగన్‌ది అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తాడేపల్లిగూడెంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ. 1. 67 లక్షలు విలువగల మినీ ట్రాక్టర్లను పంచాయతీలకు మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చెత్తతో సంపద సృష్టించారని చెప్పారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో జగన్ సంపద కేంద్రాలను మూసివేసి రాష్టాన్ని 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారని అన్నారు. జగన్ అధికారంలోకి రాగానే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌లో నిల్వ ఉన్న రూ. 2092 కోట్లను దారి మళ్లించారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ రైతు వ్యతిరేక పాలనకు నిరసనగా రైతులకు అండగా అందరం కలసి పోరాడామని తెలిపారు. తాడేపల్లి సీఎస్ఆర్ కళ్యాణమండపంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఆంధప్రదేశ్‌ను వ్యవసాయ రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి 72 శాతం పూర్తి చేశామని గుర్తుచేశారు. రైతులకు హెక్టారుకు రూ. 25 వేలకు పెంచి అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. రైతులకు అన్నిరకాలుగా అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690